జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php








సంపుటి 16 సంచిక 133 విశాఖపట్నం | శుక్రవారం 05 జనవరి 2024 | 8 పేజీలు | వెల : 5.00





హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తెలంగాణ పర్యటన ముగిసింది. ఇవాళ ఉదయం హైదరాబాద్ కు వచ్చిన వెంటనే ఆయన నేరుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి వెళ్లారు. కేసీఆర్ ను పరామర్శించిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు ఆయనతో ఏకాంతంగా చర్చలు జరిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రానున్న ఎన్నికలపై వీరు చర్చించినట్టు తెలుస్తోంది.కేసీఆర్ తో చర్చలు ముగిసిన వెంటనే ఆయన లోటస్ పాండ్ లోని తన నివాసానికి వెళ్లారు. తన తల్లి విజయమ్మతో అరగంట సేపు మాట్లాడారు. షర్మిల కాంగ్రెస్ లో చేరిన నేపథ్యంలో వీరి కలయిక ఆసక్తికరంగా మారింది. తల్లితో సమావేశం తర్వాత ఆయన బేగంపేట్ ఎయిర్ పోర్టుకు బయల్దేరారు. ముందుగా మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి ఆరోగ్యంపై మాట్లాడిన అనంతరం లోటస్ పాండ్ లోని తన నివాసానికి వెళ్లారు. లోటస్ పాండ్ లో ఉన్న తన తల్లి విజయమ్మను జగన్ ను కలిశారు. దాదాపు రెండేళ్ల తర్వాత జగన్ లోటస్ పాండ్ కు వెళ్లారు.

### రాజన్న రాజ్య స్థాపనలో...

# అన్న వదిలిన బాణం!

విజయవాడ : కాంగ్రెస్ మహా సముద్రంలో కలిసే ఏరులెన్నో.. నదులెన్నో.. ఈ కథ ఈ నాటిది కాదు. తాజా కథల్లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి రాజకీయ చాతుర్యంతో ఏపీలో జనం కోసం పుట్టిన ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ కడలిలో కలిసిపోయింది. తెంగాణలో రాజన్న స్థాపనే ధ్యేయంగా దివంగత వైఎస్ ఆర్తనయ షర్మిల రెడ్డి ఇంటిలో జన్మించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కూడా.. కాంగ్రెస్ పార్టీలో విలీనమైన తరుణంలో ఏపీ రాజకీయాల్లో ఓ సంచలనం, కలవరంసృష్టించిన వైఎస్ షర్మిల రాజకీయ ప్రస్థానం ఇది.



**ఆమె.. ఓ అస్త్రం..**

వైఎస్ షర్మిలా రెడ్డి. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి బిడ్డ. ప్రస్తుతంఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డికి సోదరి. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు. ఎట్టకేలకు తన తండ్రి బాటలోనే నడిచారు. కాంగ్రెస్ పట్ల తన తండ్రి వాత్సల్యానికి తానే సాక్ష్యంగా కనిపించారు. ఓ రాజకీయ దురంధురుడి వైఎస్ రాజశేఖరరెడ్డి కూతురుగా.. ఓ అన్న వదిలి బాణంగా షర్మిల రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇలా ఉంది. 2009 సెప్టెంబర్ 2న విమాన ప్రమాదంలో వైఎస్ రాజశేఖరరెడ్డి మరణించారు. ఆయన మరణాన్ని తట్టుకోలేక వందలాది మంది వైఎస్ఆర్ అభిమానులు చనిపోయారు. అభిమానుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ కుటుంబాలకు సంఘీభావంగా వైఎస్ఆర్ తనయుడు జగన్ మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రను ప్రారంభించారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ససేమిరా అంది. అంతే జగన్ కాంగ్రెస్ నుంచి బయటక వచ్చారు. బిడ్డ వెంటే వైఎస్ఆర్ సతీమణి విజయ లక్ష్మీ కూడా కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. ఇక్కడి నుంచే జగన్ కు అష్ట కష్టాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ నేతల పిటీషన్తో చర్లపల్లి జైలుకు వెళ్లక తప్పలేదు. అప్పుడే షర్మిలమ్మ తెరమీదకు వచ్చింది. అన్నను జైలు నుంచి రప్పించటమే కాదు,, ప్రజల్లో జగన్ కుటుంబ స్థానాన్ని సుస్థిరం చేశారు.

**జగనన్న బాణంలా..**

అన్న కోసం షర్మిల కూడా 2020 వరకు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ లో భాగంగానే పని చేశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీ కార్యక్రమాలను దగ్గరుండి చూశారు. అన్నను జనం మర్చిపోకుండా పాదయాత్రకు దిగారు. తన తండ్రి అందించిన పాదయాత్రకు సిద్ధపడింది. పులివెందులలో తండ్రి సమాధి నుంచి తన పాదయాత్రను ప్రారంభించింది. 2013 ఆగస్టు 4న ఈమె పాదయాత్ర ముగిసింది. 3112 కిలోమీటర్లు ఈ పాదయాత్ర జరిగింది. (మిగతా 2లో..)

# తూర్పులో పుంజు ఎగిరితే జైలే!



తూర్పుగోదావరి, ప్రజాపాలన ప్రతినిధి: సంక్రాంతి వచ్చేస్తోంది.. పండుగ అంటేనే ఏపీలో మరీ ముఖ్యంగా ఉభయగోదావరి జిల్లాల్లో కోడిపందాలు, గుండాట.. ఇలా అనేక రకాల ఆటలు ఆడుతుంటారు. ఇక.. కోడి పందాలు అయితే కోట్లలో జరుగుతాయి.. కొందరు సర్వం కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయనే ఆరోపణలున్నాయి. అయితే, తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందాలను నిరోధించడానికి జిల్లా కలెక్టర్ మాధవీలత రంగలోకి దిగిపోయారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో కోడి పందాలు జరగడానికి వీలులేదని పోలీస్ యంత్రాగాన్ని ఆదేశించారు. ఏ గ్రామంలోనైనా పుంజు బరిలోకి దిగితే పోలీస్?లపై కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేశారు.

**కోడివందాలు నిర్వహిస్తే అంతేగతి..**

గ్రామాలలో ఒకవేళ పందాలు నిర్వహిస్తే జైలు ఊసలు లెక్కబెట్టాల్సిందేనని, ఫంటర్లకు, బెట్టింగ్ రాయళ్లకు కఠిన చర్యలు, శిక్షలు తప్పవని హెచ్చరించారు.

(మిగతా 2లో..)

# ఏపీలో ఎన్నికల నిర్వహణపై సీఎస్ ఉన్నతస్థాయి సమావేశం..



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల కోసం ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే గత నెలలో విజయవాడ వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు అన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర స్థాయి అధికారులకు పలు సూచనలు చేసారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల అధికారులతో కూడా సమావేశమయ్యారు. ఎన్నికలు పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున చేపట్టాల్సిన చర్యలపై సీఎస్ జవహర్ రెడ్డికి పలు సూచనలు చేసారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల సన్నద్దతపై సీఎస్ జవహర్ రెడ్డి అమరావతి సచివాలయంలో కీలక సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ యం.రవి ప్రకాశ్, రవాణా శాఖ కమీషనర్ మణీశ్ కుమార్ ఎస్ఎల్బిసి కన్వీనర్?లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రానున్నసాధారణ ఎన్నికలను పటిష్టంగా సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని సీఎస్ తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సహా ఎన్నికల విధులలో నేరుగా సంబంధం ఉన్న వివిధ అధికారుల ఖాళీల భర్తీతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపు అంశాలపై సీఈవో ముఖేష్ కుమార్ మీనాతో సీఎస్ జవహర్ రెడ్డి చర్చించారు.

# ఎర్రసముద్రంలో నౌకలపై దాడులు..

**హౌతీలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన అమెరికా సహా 12 దేశాలు**



అమరావతి: ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై వరుస దాడులు చేస్తున్న హౌతీ రెబల్స్‌కు అమెరికా సహా 12 దేశాలు సీరియస్ వార్నింగ్ ఇచ్చాయి. దాడులు తక్షణమే ఆపకుంటే తమ మిలటరీకి పని చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించాయి. ఈ మేరకు 12 దేశాలు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి.అమెరికా, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బెల్జియం, కెనడా, డెన్మార్క్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, సింగపూర్, యూకే దేశాలు ఈ ప్రకటనపై సంతకాలు చేశాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ప్రతిస్పందనగా గతేడాది డిసెంబర్ 19 నుంచి ఇప్పటి వరకు హౌతీ రెబల్స్ ఎర్రసముద్రంలో 23 సరకు రవాణా నౌకలపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 12 దేశాలు సీరియస్ వార్నింగ్ ఇచ్చాయి.

### టీడీపీ, జనసేన కూటమిలో...

# బీజేపీ చేరుతుందా..?


**ఏపీ నేతల అభిప్రాయంపై సర్వత్రా ఉత్కంఠ..**




అమరావతి: టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ చేరుతుందా? ఏపీ వ్యవహారాలపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ పెట్టిందా.. పొత్తులపై అభిప్రాయాలను తెలుసుకునేందుకే తరుణ్‌చుగ్ వచ్చారా. ఇవాళ్టి పదాధికారుల సమావేశంలో ఏం జరగబోతుంది. ఇలాంటి ప్రశ్నలతో .. ఏపీలో రాజకీయం వేడెక్కింది. గెలుపే అజెండాగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఇదే తరుణంలో ఏపీ బీజేపీ కూడా దూకుడు పెంచింది. విజయవాడ కేంద్రంగా బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి నేతృత్వంలో పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో మొత్తం 11అంశాలతో ఏపీ బీజేపీ రాజకీయ తీర్మానం చేసింది. 10 తీర్మానాలు వైసీపీ వైసీపీ వైఫల్యాలపై చేస్తే.. ఒక తీర్మానం మాత్రం జనసేన మిత్రపక్షమని పేర్కొన్నారు. ఈ రాజకీయ తీర్మానాన్ని ఏపీ బీజేపీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఏపీలో వైసీపీ సర్కార్ అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి. వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త ఫ్యాక్టరీ కూడా రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా చెప్పుకొని ప్రభుత్వం పబ్బం గడుపుతోందని మండిపడ్డారు పురందేశ్వరి.

**టీడీపీతో పొత్తుపై పార్టీ నేతలతో చర్చించనున్న తరుణ్‌చుగ్**

మరోవైపు తీర్మానాల్లో టీడీపీతో పొత్తు అంశాన్ని ప్రస్తావించలేదు. టీడీపీతో పొత్తు అంశాన్ని పార్టీ మైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పార్టీ ముఖ్య నేతలు సూచించారు.

## ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి, పర్మినెంట్ చేయాలి: ఏఐటియుసి



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: ఆశా కార్యకర్తలకు 15 వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు ప్రభుత్వసెలవులు,సంక్షేమ పథకాలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాల ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి సపా, సునీల్ కుమార్,, ఆశా యూనియన్ నాయకులు ఖతీజాభి, చెన్నమ్మ,లు పేర్కొన్నారు.కడపజిల్లా పోరుమా మిళ్ళ మండలం టెకూరుపేట లోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఆశా కార్యకర్తలునిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.అయితేప్రభుత్వం ఆశాకార్యకర్తలకు10వేలు వేతనంలో నెలకు 3 వేలు డ్యూటీ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.టిఏ, డిఎలుచెల్లించటం లేదన్నారు.24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందన్నారు.టైమింగ్స్, సెలవులు లేవు. వర్క్ టెన్షన్లో అనారోగ్యంపాలై చనిపో తున్న వారి సంఖ్య పెరుగుతోంద న్నారు.చనిపోయిన వారికి ఎటు వంటి ఎక్స్ గ్రేషియో చెల్లించడం లేదని,ఆశాలకు సంబంధం లేని టెక్నికల్ వర్క్స్, ఎన్ సిడిసి సర్వేలు లాంటి పనులుచేయిస్తున్నారన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయించడంతో పనిభారం పెరిగింద న్నారు. ఆన్లైన్ పనివలన సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంద న్నారు.ఆశా వర్కర్స్ గర్భవతులుగా ఉన్నప్పటికీ ప్రసవ సమయం వరకు డ్యూటీ చెయ్యాల్సివస్తున్నదన్నారు. ఆశాలకు మెటర్నిటీ లీవ్ వర్తింప చెయ్యటం లేదన్నారు. అనారోగ్యం పాలైనా సెలవులు ఇవ్వడం లేద న్నారు.ప్రభుత్వం నాసిరకమైన సెల్ ఫోన్స్ సప్లై చేయటంతో అవి ఏమాత్రం పనిచేయడం లేదన్నారు. దీర్ఘకాలంగా సేవలందించిన ఆశా లకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రిటైర్ చేస్తున్నారన్నారు.అర్హత కలిగిన ఆశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయటం లేదన్నారు. ఈ సమస్యలపై అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చి ఉన్నా ము. కానీ ఫలితం లేదన్నారు. ఆశాలకు సంబందం లేని ఆన్ లైన్ పనులు చేయించరాదన్నారు. పని భారాన్ని తగ్గించాలన్నారు ప్రభుత్వ శెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్ అమలు చెయ్యాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి. 62 సంవత్సరాల రిటైర్మెంట్ ఆశాలకు కూడా వర్తింప చెయ్యాలని,కోవిడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన ఆశా లకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వా లని, కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ఎన్ హేచ్ఎం నిబంధనల ప్రకారం 1000నుండి 1200ల జనాభాకు ఒక ఆశా వర్కర్ నునియమించాలని,ప్రభుత్వసంక్షేమ పథకాలు వర్తింపచెయ్యాలని,4జి సిమ్ లు సపోర్ట్ చేసే నాణ్య మైన సెల్ ఫోన్స్ ఇవ్వాలని కోరారు.. గౌరవ వేతనం ఒకేసారి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం డాక్టర్ శ్రీవిద్య మేడంకు , సాదు వెంకటేశ్వర్లు, విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వీరాంజనమ్మ , వెంకట లక్ష్మమ్మ, మహబూబ్ చాంద్, వెంకట సుబ్బమ్మ, జయంతి, విజయ, రజిని, సైదాబీ, ఆదిలక్ష్మి, కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి అత్యవసర సమావేశం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ అత్యవసర సమావేశంలో విజయమ్మ మాట్లాడుతూ మండలానికి ముగ్గురుని పర్యవేక్షణకులను నియమించారు. సమయం తక్కువ ఉన్నందున ఇన్చార్జ బొజ్జ రోశన్న మరియునాయకులు కార్యకర్తలు ఇంటింటా తిరిగి ప్రచారం ముమ్మరం చేయాలని ఎన్నికల కోసం సన్నద్ధం అవ్వాలని వారు కోరారు. కార్యకర్తలు నాయకులు బాగా కష్టపడాలి అని తెలిపారు. ఈసారి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు

## చాట్రాయి మండల తహసిల్దార్ హఠాన్మరణం

నూజివీడు, జనవరి 04, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గ పరిధిలోని చాట్రాయి మండల తహసిల్దార్ చిట్టిపోతుల విశ్వనాధరావు(54) గురువారం గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. విస్సన్నపేటలో నివాసం ఉంటున్న తహసిల్దార్ విశ్వనాధరావుకు ఉదయం చాతిలో నొప్పి రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆయనను ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో ప్రధమ చికిత్స ద్వారా బతికించే ప్రయత్నం చేశారు. ఆసుపత్రికి చేరుకోగానే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ హఠాత్ పరిణామానికి జిల్లాలోని ఉన్నతాధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్రిందటి రోజు సాయంత్రం వేళ వీడియో కాన్ఫరెన్స్ లో మండల ప్రగతిపై ఉన్నతాధికారులతో హుషారుగా పాల్గొన్నట్లు పలువురు అధికారులు తెలియచేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తాసిల్దార్ విశ్వనాధరావు సతీమణి సుశీల ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ ఆఫీసులో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెద్ద కుమార్తె అలేఖ్య వైద్యాధికారిగా సేవలు అందిస్తుండగా, చిన్న కుమార్తె కీర్తి చదువు కొనసాగిస్తున్నారు.

పలువురి సంతాపం:

చాట్రాయి మండల తహసిల్దార్ విశ్వనాధరావు మృతి పట్ల నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, నూజివీడు తహసిల్దార్ ఎల్లారావు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు, సిపిఐ నాయకులు చలసాని రామారావు, ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ లు తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రాజన్న రాజ్య స్థాపనలో...

# అన్న వదిలిన బాణం!

(మొదటి పేజీ తరువాయి)

ఆ తరువాత జగన్ జైలు నుంచి వచ్చి తన పాదయాత్రను నిర్వహించారు. ఇక 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో షర్మిల తన సోదరుడు వైఎస్ జగన్ స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృతంగా ప్రచారం చేశారు. అన్నకు వెన్నుదన్నుగా నిలవటమే కాదు,, అధికారంలోకి వచ్చే వరకూ వైపీపీలో కీలక పాత్ర పోషించారు.

**వైఎస్ఎర్ బిడ్డలా..**

వైఎన్ఆర్ కాంగ్రెన్ పార్టీకి అనూహ్యంగా షర్మిలా దూరమయ్యారు. ఈ స్థితిలోనే తెలంగాణ వేదికగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని షర్మిల ప్రకటించారు. కొత్త పార్టీ పెట్టిన ఏడాది తర్వాత ఆమె తల్లి వైఎస్ విజయమ్మ తన కుమారుడి పార్టీవైఎస్సార్సీపీకి రాజీనామా చేసి షర్మిల పార్టీకి మద్దతు ప్రకటించారు.ఇక షర్మిల తన రాజకీయ ప్రస్థానంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆమె తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేవెళ్ల నుంచి పాదయాత్ర జరిపి అధికారంలోకి వచ్చారు. అదే సెంటిమెంటుతో షర్మిల రెడ్డి కూడా 2021 అక్టోబర్ 20 న చేవెళ్ల నుంచి తన పాదయాత్రను ప్రారంభించారు. ఖమ్మం జిల్లా పాలేరు వరకూ కొనసాగించారు. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు సంపాదించుకున్నారు. 3800 కిలో మీటర్లు పాదయాత్ర చేసిన మొదటి మహిళగా షర్మిల రికార్డు సృష్టించారు. తాజాగా జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చి పోటీ నుంచి విరమించుకున్నారు.

**వైవాహిక జీవితం..**

షర్మిల మత ప్రచారకుడు అనిల్ కుమార్‌ను కుల, మతాంతర చేసుకున్నారు. అనిల్ కుమార్ హిందువు. కానీ, వైఎస్ఆర్ కుటుంబం క్రిస్టియన్ కావడంతో 1995లో షర్మిలను వివాహం చేసుకున్న తర్వాత క్రైస్తవ మతంలోకి మారారు. 1998లో అనిల్ మత ప్రచారకుడు అయ్యారు. అనిల్ కుమార్, షర్మిల దంపతులకు. రాజా రెడ్డి, అంజిలి రెడ్డి ఇద్దరు పిల్లలున్నారు. ఫిబ్రవరి 17న అట్లూరి ప్రియతో రాజారెడ్డి వివాహం జరగనుంది. ప్రియా చట్నీస్ ఫుడ్ చైన్ యజమాని అట్లూరి విజయ వెంకట ప్రసాద్ మనవరాలే ప్రియ. వైఎస్ రాజా రెడ్డి, ప్రియా అట్లూరి అమెరికాలో మాస్టర్స్ చదువుతున్న సమయంలో పరిచయమయ్యారు. వీరిది ప్రేమ, పెద్దలు కుదిర్చిన వివాహం కావడం విశేషం.

# తూర్పులో పుంజు ఎగిరితే జైలే!

(మొదటి పేజీ తరువాయి)

పండుగ దినాల్లో కోడి పందాల నిరోధానికి 144సెక్షన్ అమలులో ఉందని పేర్కొన్నారు. కోడిపందాలతో పాటు ఇతర నిషేధిత ఆటలను ఆడటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని వార్నింగ్ ఇచ్చారు.

**గ్రామ కమిటీలు ఏర్పాటు..**

కోడి పందాల నిషేధ ఉత్తర్వులు అమలకు గ్రామ కమీటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు కలెక్టర్ మాధవీలత వెల్లడించారు. కోడిపందాల నిషేధంపై గ్రామాలలో టామ్ టామ్ వేయించడం, మైక్ ప్రచారం చేయించడం, కరపత్రాలు పంపిణీకి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు గత సంవత్సరం కోళ్ల పందాల నిర్వహణకు, బరుల ఏర్పాటుకు స్థలాలు ఇచ్చిన భూయజమానులను గుర్తించి అధికారులు ముందస్తు నోటీసులు జారీ చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి పందాలు జరిగితే గ్రామ, మండల కమిటీలను బాధ్యులుగా చేస్తామని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత సీరియర్‌గా హెచ్చరించారు. కాగా, ఏటా కోడి పందాల నిర్వహణపై ప్రభుత్వం సీరియస్?గా హెచ్చరించినా.. కొన్ని ప్రాంతాల్లో పందాలు కొనసాగుతోన్న విషయం విదితమే. అయితే ఈసారి స్వయంగా కలెక్టర్ రంగంలోకి దిగడంతో పందెం రాయుళ్లు రాజకీయ వత్తిడి తెచ్చేందుకు సమాయత్తమవుతున్నారు.

## జయహెూ బిసి సమావేశానికి బయలు దేరిన టిడిపి శ్రేణులు



గుడివాడ : జయహెూ బిసి సమావేశానికి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టిడిని బిసి నాయకులు కార్యకర్తలు. మంగళగిరిలో గురువారం జరిగే బిసి జయహు సభకు వెనిగండ్ల రాము నేతృత్తంలో బారి సంఖ్యలు టిడిపి శేణులు బయలు దేరిన పలు వాహనాలకు టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జాడ నాగరాజు, దేవరపల్లి కోటి, తుమ్మలపల్లి రాధాకృష్ణ, సాంబయ్య, మసిముక్కు వేణు, అంగడాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## పెలికాన్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : స్థానిక నాగవరప్పాడులోని పెలికాన్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ, ఇహెచ్ఎస్ వైద్య సేవలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) గురువారం ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభమైన పెలికాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ యలమంచిలి రోజా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్, ఐఎంఎ అధ్యక్షులు డా॥పాలడుగు వెంకట్రావ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, మెరుగుమాల కాళీ, గొల్ల రామకృష్ణ, పాలడుగు రాంప్రసాద్, లోయ వరాలు, ప్రముఖ వైద్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి జగన్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట జనవరి 4 ప్రజాపాలన ప్రతినిధిస్థానిక ప్ర భుత్వ హా స్పటల్ నందు పట్టణంలోని 6, 9 సచివా లయ పరిధి లోని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యు లు సామినేని ఉదయభానుఆరోగ్య శ్రీ కా ర్డులను పం పిణీ చేశారుఈ సందర్భంగాఆయన మా ట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో వై ఎస్సార్ ఆ రోగ్యశ్రీతో రూ.లక్షలు ఖరీదైన వైద్యం పూ ర్తి ఉచితం గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంది స్తున్నారని అన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల మిం చి వైద్యం చేసేవారు కాదని అన్నారు.నేడు 25 లక్షలు వరకు పెంచుతూ జగన్మోహన్ రెడ్డినిర్ణయం తీసుకు న్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ క్రింద ఉచి త వైద్యసేవలు పొందడం ఎలా అనేదానిపై ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు తదితర అధికారులు ప్రజలకు అవగాహన క ల్పించాలని సూచించారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వైద్యాధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

### టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి

### ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైసీపీకి రాజీనామాలు

### పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై

### టిడిపి చేపట్టిన రా కదిలి రా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



పర్చూరు, జనవరి 04, ప్రజాపాలన : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న జగన్ ప్రభుత్వంపై, ప్రజలనుంచి తిరుగుబాటు మొదలైం దని, అసమర్ధ, అరాచక రాజకీయంపై, సొంత పార్టీ నేతలే అసమ్మతిగళం వినిపిస్తున్నారని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఈనెల 5వ తేదీన కదిరిలో జరగనున్న రా..,కదలిరా...,కార్యక్రమానికి, టిడిపి అధి నేత చంద్రబాబు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను, ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లా డుతూ, వైసీపీ ప్రభుత్వంపై, ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఆత్మస్థైర్యం కోల్పోయారన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకం, దౌర్జన్యం, దోపిడి తప్ప, ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజలంతా జగనాసుర పాలన అంతమొందించాలని దీక్షబూనారని పేర్కొన్నారు. అరాచక ఉన్మాది పాలనకు, చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. ఐదేళ్లు జగన్ నమ్మి మోసపోయామని, ఆయన వెంట నడిచిన ఎమ్మెల్యేలే చెప్పడం ఆయన దుష్ట పాలనకు నిదర్శనమన్నారు.

ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక...

ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎన్ఆర్సీపీకి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై చెప్తున్నారని, ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెప్తున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని, రాజీనామాలు చేస్తున్నారన్నారు. వైసీపీలోని చాలా మంది ఎంపీలు, తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో, వారికే అర్థం కావడం లేదు. జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారవే అని భావించి, పార్టీ మారుతున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువా త, ఏపీ అభివృద్ధి పదేళ్లు వెనక్కి నెట్టబడిందన్నారు. దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే, వైసీపీకి గుడ్ బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చెప్పుకునేందుకు ఒక్క అభివృద్ధి పని చేయకపోవడం కారణంగా, ప్రజలు తమ కు ఓట్లు వేయరని వైసీపీ వారు ప్రజలను భయపెడుతున్నారన్నారు.

ప్రజా సేవలో వైసిపి వైఫల్యం.

జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు, జగన్ ప్రయత్నిస్తున్నార న్నారు.2024 ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ, జగన్‌లో అధికారం కోల్పోతామనే భయం పట్టుకుందన్నారు. అందుకే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలను ఒక నియోజ క వర్గం నుంచి మరొక నియోజక వర్గానికి మార్చుతున్నారన్నారు.ప్రజా సేవ చేయడంలో వైసీపీ పూర్తిగా వైఫల్యం చెందిందని,ఈ కారణంగా వైసీపీ తన సొంత పార్టీ అభ్యర్థులను పార్టీలో కొనసాగాలని సూచిస్తోందన్నారు. మరో వైపు శక్తివంచన లేకుండా అభ్యర్థులను మార్చు తోంద న్నారు. కేవలం జగన్ తన అధికారాన్ని, స్థాయిని నిలబెట్టుకోవడానికి, శాయశక్తులా ప్రయత్నిస్తున్నప్పటికీ, పార్టీ భవిష్యత్తు పై సొంత పార్టీ వర్గీయులు సందిగ్ధంలో ఉన్నారన్నారు.

ఒక్క ఛాన్స్ తో ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్.

ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఓటమి భయం పట్టుకుందని, ఇప్పటి వరకు 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ప్రజలకు భయపడి సొంత సీటులో పోటీ చేసేందుకు సిద్దంగా లేరన్నారు. వీరంతా ప్రజలకు చేసిందేమీ లేదని, వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయంతో వారంతా ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో, ఎమ్మెల్యేలు ప్రజలకు సేవ చేయడంలో విఫలం కావడం, వైసీపీ వారిని నిర్ధాక్షిణ్యంగా దోపిడీచేయడం వల్ల, ఇలాంటి పరిస్థితి అనివార్యమైందన్నారు. ఇప్పటికే మరో 50 మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారన్నారు. వారి మీద ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఇందుకు కారణమన్నారు.

రా కదిలి రా.. ను జయప్రదం చేయండి..

ఈనెల ఐదున కదిరిలో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్ డైరీ ను ఆవిష్కరించిన విద్యాశాఖ అధికారి




కారంపూడి... జనవరి04...ప్రజాపాలన... ప్రతినిధి.... పట్టణంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్ను మరియు డైరీ బుక్ ను ఆవిష్కరించిన విద్యాశాఖ అధికారి తిరుమేళ్ల రవికుమార్. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర నాయక్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రసన్న గౌరవ అధ్యక్షులు జి భాస్కరరావు ఉపాధ్యక్షులు ఏవి లక్ష్మి కుమారి సభ్యులు భాగ్యలక్ష్మి ,బాబు నాయక్ ,మాన్ సింగ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ధర్నా




బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 4: రెండవ రోజు బిక్షాటన : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ శానిటరీ వర్కర్స్ యూనియన్ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దశలవారి పోరాటం చేస్తున్న, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు మీరెత్తకుండా వ్యవహరిస్తు మమ్ములను వీధిపాలు చేస్తున్నారు. ప్రభుత్వంతో మా నాయకులు చర్చలు విఫలం చెందడంతో గత్యంతరం లేని పరిస్థితు లో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో నేను అధికారం చేపట్టిన వెంటనే పరిష్కరిస్తాను అంటూ వాగ్దానం చేయడం జరిగింది. నాలుగున్నర సంవత్సరాలు అయినా ఒక్క హామీ అమల చేయలేదు. చిరు ఉద్యోగులమైన మాకు వెంటనే ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు సమాన పనికి సమాన వేతనం ఇచ్చి మా కార్మికులను అందరికీ పర్మినెంట్ చేయాలని పలు డిమాండ్స్ ను పరిష్కరించాలని, పరిష్కరించే వరకు ధర్నా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ ధర్నాలో జెల్లీ భాగ్య శ్రీధర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి, డి.వి. సుబ్బారావు జిల్లా అధ్యక్షులు, ఎన్. సత్యవతి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, డొక్కా మాలయాద్రి సెక్రెటరీ, డి. శారద, పి. అంకమ్మరావు, డి. విజయలక్ష్మి, ఎస్. దుర్గాదేవి, డి. గోపమ్మ, వి. కనకారావు, మెలిక అంకాలు, కె. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధి వెంకటేశ్వరరావు ద్వితీయ వర్ధంతి



భీమవరం, జనవరి 4 (ప్రజాపాలన ప్రతినిధి) :మున్సిపల్ మాజీ చైర్మన్, దివంగత ప్రజా నాయకుడు గ్రంధి వెంకటేశ్వరరావు (జివిఆర్) ద్వితీయ వర్ధంతిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జివిఆర్ విగ్రహానికి ఆయన తనయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు తిరుమాని ఏడుకొండలు,తోట భోగయ్య, కోడే యుగంధర్, గూడూరి ఉమాబాల తదితరులు మాట్లాడుతూ జివిఆర్ భీమవరం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ముక్కు సూటిగా మాట్లాడుతూ ప్రజల చేత ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న జివిఆర్ రాజకీయంగా ఎంతో మందికి ఆదర్శంగా నిలవడంతో పాటు అనేకమందికి రాజకీయ బిక్ష పెట్టారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎంతో చురుకుగా వ్యవహరించి నిత్యం ప్రజల సంక్షేమ కోసం పాటుపడ్డ జివిఆర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ అభివృద్ధి కారకుడుగా ప్రజల మధ్యనే ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, నందమూరి ఆంజనేయులు, నల్లం రాంబాబు, ముద్దల కరుణ్ కుమార్, పాలవెల్లి మంగ, వేండ్ర విజయదుర్గ, కానుబోయిన వెంకటరమణ, మాదిరెడ్డి శ్రీనివాస్, అల్లూరి నాగవల్లి, కందికట్ల ఎడ్వర్డ్,చెల్లంకి గిరి, చెల్లబోయిన సూర్య ప్రకాష్ , గుంటి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 7న జిల్లా స్థాయి చెకుముకి సైన్సు టాలెంట్ టెస్ట్



పోరుమామిళ్ల మండలం, ప్రజా పాలన ప్రతినిధి: డిసెంబర్ నెల 21వ తేదీన మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు జరిగిన విషయం తెలిసినదే. అయితే మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు ఈ నెల ఏడవ తేదీన జరుగ బోయే జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావాలని, ఈ పోటీలు వై. ఎస్సార్ కడప జిల్లా, ఖాజీపేట మండలం లోని రవీంద్రారెడ్డి జూనియర్ కళాశాల నందు ఉదయం 9 గంటలకు జరుగునని జన విజ్ఞాన వేదిక, పోరుమామిళ్ల మండల కన్వీనర్ గుడిమె.గురయ్య ఒక ప్రకటన లో తెలిపారు.

## గ్రామాలలోని సమస్యలు పరిష్కరించుకోవటానికి గ్రామ సభలు దోహదపడతాయి..: ఎంపీటసీ తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 4: బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామ పంచాయతీ లో జరిగిన గ్రామ సభలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని గ్రామంలోని పలు రకాల సమస్యలు గురించి చర్చించి గ్రామ సచివాలయం ద్వారా అందుతున్న సేవలు గురించి వివరించారు. గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామంలోని అన్ని సమస్యలు గురించి కూలంకుషంగా చర్చించుకొని పరిష్కరించు కోవటానికి గ్రామ సభ ఒక చక్కటి వేదిక కనుక గ్రామస్తులు అందరూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి సమస్యను అతి సులువుగా నే కాకుండా ఒక ఛాలెంజ్ లాగా తీసుకొని ప్రజలకు మేలు చేయటంలో గ్రామ సచివాలయాల పాత్ర అతి కీలకం అని తెలియ జేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లో కళ్ళకు శస్త్ర చికిత్స చేయించుకున్న 31మంది గ్రామస్తులకు గౌరవ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న కళ్ళజోడు లను ఎంపీటీసీ తాండ్ర పంపిణీ చేశారు. మార్చి నెలలో గ్రామంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ క్యాంప్ ను కూడా గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులు అందరికీ ఎంపీటీసీ తాండ్ర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సభలో సెక్రటరీ పి వెంకటేశ్వరరావు, పంచాయతీ ఐదవ వార్డు మెంబర్ తాండ్ర పద్మావతి, ఎనిమిదవ వార్డు మెంబర్ తాండ్ర సాంబ్రాజ్యం, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో ఏపీ ఎం. ఆర్. పి. ఎస్. నూతన కమిటీ ఎన్నిక



ఎర్రగుంట్ల ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం ఏపీ ఎమ్మార్పీఎస్ ఎర్రగుంట్ల మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది, ఈ ఎన్నికలో కొమ్ము.రఘురాముడు ను జమ్మలమడుగు నియోజకవర్గ APMRPSస్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షునిగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా కొమ్ము రఘురాముడు తనకు పదవి రావడానికి సహకరించిన దండు వీరయ్య కు కే.సహదేవుడు, మరియు కడప జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య ,రాష్ట్ర డప్పు, చర్మ కళాకారుల అధ్యక్షులు నాగభూషణం, మరియు ఎర్రగుంట్ల ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ దండు వీరయ్య మాదిగ ఆదేశాల ప్రకారం 08/01/2024 తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ గారి కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది.

**ప్రధానంగా మాడిమాండ్స్ !**

1) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లోని ముద్దాయిలకు పోలీస్ స్టేషన్ లో ఇచ్చే 41 సిఆర్పి స్టేషన్ బెల్ ను రద్దు చేయాలి! 2) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లోని బాధితుల పక్షాన పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి ! 3) ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం దళిత గిరిజనులకు పెండింగ్ లో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి ! 4) దేశవ్యాప్తంగా ఉన్న దళిత గిరిజనులకు సామాజిక భద్రతా పింఛన్ వయోపరిమితిని 50 సంవత్సరాలకు తగ్గించి ప్రతి నెల 6000 రూపాయలు పంపిణీ చేయాలి !5) దళిత గిరిజనులకు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం బాధిత కుటుంబాలకు నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి, ఇంటి నివాస స్థలం రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాతంగా అమలు చేయాలి ! పై డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల , గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలియజేయడమైనది.

## ఐక్యమత్యంతోనే సమస్యల పరిష్కారం

**రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సెక్రటరీ జెర్రిపోతుల రమణా**



చీరాల, జనవరి 04, ప్రజాపాలన : ఐక్యమత్యంతోనే సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందని, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ అండగా ఉంటుందని, రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సెక్రటరీ జెర్రిపోతుల రమణాజి స్పష్టం చేశా రు. చీరాలలో గురువారం ప్రైవేట్ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అసోసియేషన్ సెక్రటరీ జెర్రిపోతుల రమణాజి మాట్లాడుతూ,ప్రభుత్వం, ప్రైవేట్ కళాశాలలకు ఇచ్చే ఫీజురీయిం బర్స్మెంట్ను, విద్యార్థుల తల్లుల అకౌంట్లలోకి కాకుండా, నేరుగా కళాశాల అకౌంట్కు పంపే విధంగా, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలను పరిష్కరించడానికి, న్యాయపోరాటం కూడా చేస్తున్నామని తెలిపారు. కళాశాలల యాజమాన్యం ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అందరూ ఐక్యమత్యంగా ఉండి, సమస్యలను పరిష్క రించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే డిగ్రీ విద్యలో ప్రతిఏడాది కొత్త నిబంధనలు విధిస్తుండటంతో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చ లేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ రమణాజీని, మర్యాదపూర్వకంగా చీరాల ప్రైవేట్ డిగ్రీ కళాశాల ల యాజమాన్యప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో చీరాలలోని అన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## నందవాడ వైసిపి నాయకులు రూపొందించిన క్యాలండర్‌ను అవిష్కరంచిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : నందివాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండరన్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆవిష్కరించారు. బుధవారం నూతన సంవత్సర క్యాలండర్‌ను కొడాలి నాని పార్టీ నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నందివాడ మండల ప్రజల త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు. నిత్యం తన వెన్నంట నిలుస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మండల నాయకత్వానికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి పేయ్యల ఆదాం, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు కొండపల్లి కుమార్‌రెడ్డి, దేశిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, చింతాడ నాగూర్, గుల్లపూడి చంద్రశేఖర్, తోట నాగరాజు, తమ్మినేని రోమేశ్వరరావు, కందుల నాగరాజు, మెరుగుమాల కాళీ, మండలి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు



నందిగామ జనవరి 4 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మె ల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని పట్టణ మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీకి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లా డుతూ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపా రు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభు త్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొనిఆర్థికంగా, సామాజికంగా మరింత ఉన్న త స్థాయికి చేరుకోవాలని సూచించారు. జగనన్న సంక్షేమ పథకాల డబ్బులను మహిళల ఖాతాల్లోనే జమ చేస్తూ వారికి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మెప్మా సీవోలు, మెప్మా సి బ్బంది, డ్వాక్రా మహిళలు, పలువురు పాల్గొన్నారు

## దేవాలయాల అభివృద్ధికి కృషి ప్రభుత్వ విప్ సామినే ని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 4 ప్రజా పాలన ప్రతినిధిజగ్గ య్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామం నందు శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం శంకుస్థాపన కా ర్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వ విప్,ని యో జకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్ర భుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందన్నారు. ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో వెంక టేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేయిం చడం జరిగిందన్నారు. ఈ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం బీసీ కమ్యూ నిటీ హాల్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన కార్యక్ర మం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెనుగంచి ప్రోలు మండల వ్యాప్తంగా అత్యధికంగా నవాబు పేట గ్రామ ప్రజలకు జగనన్న ఇల్లు కేటాయించడం జరిగిం ది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధు లు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్క రించాలి: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 4 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణ ముందు గురువా రం నాడు గత పది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు పట్టణ తెదేపా కౌన్సిలర్లు మ రియు తెదేపా నేతల బృందంతోమాజీ శాసనసభ్యు రాలు తంగిరాల సౌమ్య కలిసి సంఘీభావం తెలియ జేసి వారి జీవనోపాధి కోసం నిత్యవసర సరుకుల కి ట్లను మున్సిపల్ కార్మికులకు అందజేశారు ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూపారిశుద్ధ్య కార్మికులు మన జీవితంలో ఒక భాగంఅన్నారువారు ఒక్క రోజు పని చేయకపోయినా ఎక్కడికక్కడ పారిశుద్ధ్యం లో పించి అంతా మురికితో నిండిపోతుందన్నారుగత ప ది రోజులుగా మున్సిపల్ కార్మికులకు పండగలు లే వు, వేతనాలు లేవు చాలా దుర్భరమైన జీవితం గడు పుతున్నారన్నారురాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిప ల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## 31వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష



గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరమాని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక 31వ వార్డ్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 నిర్వహించి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను. నాయకులు మండలి హనుమంతురావు, ఎం.వి నారాయణరెడ్డి, వార్డు పెద్దలు నైనవరపు శేషు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 05, జనవరి 2024

# త్రిగళ త్రిమూర్తులు

నారదుడు తన గంధర్వ గాత్రంతో ముల్లోకాలవారికి సమాచారాన్ని శ్రావ్యంగా వినిపిస్తున్నాడు. ఒకనాడు నూతనంగా అక్కడకు విచ్చేసిన త్రిమూర్తులు కనిపించారు. ఒకరు సినీ సంగీతాన్ని తన అమృత స్వరంతో శ్రోతలకు ఆశ్వాసన కలిగిస్తున్నాడు. సాక్షాత్తు ఆ శ్రీకృష్ణుడు పలికిన భగవద్గీతను అజరామరం చేస్తున్నాడు. ఒకడు విరించిలా శ్రీరామ, శ్రీకృష్ణుల గాథను జలద గంభీర గళంతో వినిపిస్తున్నాడు. మరొకడు గంధర్వ, తుంబురులను మించిన స్వరజ్ఞానంతో, కర్ణాటక సంగీతాన్ని కర్ణపేయంగా వినిపిస్తున్నాడు. వారిని చూసి అవాక్కయ్యాడు నారదుడు. 'నాకు మా త్రిమూర్తులు బాగా తెలుసు. తరవాతి కాలంలో కవిత్రయం అయిన నన్నయ, తిక్కన, ఎర్రన, సంగీత త్రిమూర్తులైన ముత్తుస్వామి, త్యాగయ్య, శ్యామశాస్త్రి తెలుసు. ఈ మువ్వురు ఎవరో' అనుకుంటున్నాడు. అప్పటికే త్రిమూర్తులు, కవిత్రయం, సంగీత త్రిమూర్తులు, గంధర్వులు, వ్యాసవాల్మీకులు తదితరులు... సంభాషించుకోవటాన్ని నారదుడు ఓ పక్కగా నిలబడి వింటున్నాడు. "ఓ వాణీ! నీ వీణానాదం కంటె మధురమైన గళం ఈ ఘంటసాల మనకు వినిపిస్తున్నాడు. గంధర్వా! నీ పేరును ఆయనకు చేర్చి, అపర గంధర్వగానం అంటున్నారు. ఆయన పాడే విలాప గీతాలు వింటుంటే నా గుండె ద్రవిస్తోంది. సంగీత సాధన చేసిన కంఠస్వరం అది. అందుకే చలనచిత్ర గీతాలకు సంగీతస్థాయిని తీసుకువచ్చాడు" అంటూ, ఆ పక్కనే నిలబడిన శ్రీ వెంకటేశ్వరుని చూస్తూ, 'శేషశైలావాసా! శ్రీ వెంకటేశా!' అంటూ నీ మీద ఎన్ని పాటలు పాడాడో.. అని విరించి పలుకుతుంటే... సరస్వతీదేవి పరవశంతో, "మహానుభావా, భూలోకంలో రాళ్లను కరిగించిన నీ గాత్రానికి నా వీణానాదం అందించాలనుంది" అంటూ లాలనగా ఘంటసాలను ముద్దాడుతుంటే: బొమ్మను చేసి ప్రాణం పోసి, రానిక నీ కోసం చెలీ, కనుపాప కరవైన... అంటూ ఆ గొంతు పలికిన విషాదానికి అందరి చక్షువులు చెమర్చాయి. 'మనలను ఆనందింపచేయడానికా అన్నట్లుగా, అల్పాయుష్కుడై మన దగ్గరకు వచ్చేశాడు' అని విధాత పలికాడు. ఆ సుందర దృశ్యం చూస్తున్న సినీ సంగీత దర్శకులంతా ముక్త కంఠంతో, "ఈ మహానుభావుడి కారణంగానే మా సంగీతానికి ప్రాణప్రతిష్ఠ జరిగింది" అన్నారు. గేయ రచయితలు.. "మా అక్షరాలకు ప్రాణప్రతిష్ఠ చేసి, మాకు శాశ్వతత్త్వం తీసుకువచ్చాడు.." అంటుంటే, మురిపెంగా ముడుచుకుపోయిన ఘంటసాలను తన దక్షిణాంకం మీద కూర్చోపెట్టుకున్నాడు విరించి. ఆ పక్కన ఉన్న ఉషశ్రీ మీదకు దృష్టి సారించాడు విధాత... 'వాల్మీకీ! నీ రామకథను వాడి గళం పలుకుతుంటే... చెరకు పానకంలా ఎంత తియ్యగా ఉంటుందో. ఆ కంఠంతోనే నీ రామాయణాన్ని లక్షల మంది ప్రజల ఇళ్లలోకి తీసుకువెళ్లాడు. ఆ కంఠంలో నిజాయితీ తిష్ఠ వేసుకుంది. ఆ పలుకులో సూటిదనం గూడు కట్టుకుంది. వాడిని 'ఆంధ్ర వాల్మీకి', 'రేడియో వ్యాసుడు' అని ప్రజలు ప్రస్తుతించారు. వీడికి ఎవరు ఏ బిరుదు ఇచ్చినా తిరస్కరించాడు. మీకు లేని బిరుదులు వాడికి వద్దన్నాడు ఈ ఉషశ్రీ. మీరంటే వాడికి ఎంత ప్రాణమో. నీ రాముడికి, నీ సీతకి, నీ హనుమకి... ఒకరనేమిటి నీ కలం నుండి జాలువారిన ప్రతి పాత్రను సజీవం చేశాడు.. అని చతుర్ముఖుడు అంటుంటే... వ్యాసుడు.. "లక్ష శ్లోకాల భారతం రాసిన నాకు వాడిని పొగడటానికి పదాలు రావట్లేదు' అన్నాడు. సమయపాలన వాడి ఆత్మ. ఆకాశవాణి నుండి వాయురూపంలో వెలువడుతున్న వాడి వాణి మనలను చేరుతున్న సమయంలో నేను కూడా ఆ వాణిని ఆస్వాదించాను' అంటూ తన పలుకులుతో ఉషశ్రీని ముద్దులాడాడు. అంతలోనే చతుర్ముఖుడు... 'భారత భాగవతాలను పాతికేళ్లు నిండకుండానే కరతలామలకం చేసుకుని, తండ్రి సహకారంతో ఆంధ్రీకరించాడు ఈ బుడతడు. నీ కృష్ణుడు, నీ భీష్ముడు, నీ ధర్మరాజు, నీ ద్రౌపది, నీ కుంతి, నీ కర్ణుడు, నీ ద్రోణుడు... ప్రతి పాత్ర ఔచిత్యాన్ని సామాన్యులకు చేరవేశాడు. ఇంకా "మహర్షులారా! మీ ఇద్దరినీ తన చెరో భుజం మీద కూర్చోపెట్టుకుని ఒంటరిగా మోసాడు. ఆ బాధ్యతను ఒక తపస్సులా భావించి, ఆకాశవాణిని నైమిశ తపోవనంగా మార్చాడు. మీ కావ్యాలను ఆకాశవాణి ద్వారా సజీవంగా ఉంచాడు" అన్నాడు. అంతా గమనిస్తున్న శ్రీరామచంద్రుడు.. 'జానకీ! ప్రతి సంవత్సరం భద్రాచలంలో జరిగే నా కల్యాణాన్ని లక్షలమందికి ప్రత్యక్షంగా చూస్తున్న అనుభూతిని కలిగించాడు. నా పెళ్లికి పౌరోహిత్యం వహించి, నా చేత నీకు మూడుముళ్లు వేయించాడు. నా చేతిలోని ముత్యాల తలంబ్రాలను నీలి రంగులోకి మార్చాడు. నిన్ను సిగ్గుపడమన్నాడు. ఆ మాటలను తలచుకుంటున్నప్పుడల్లా, నువ్వు సిగ్గులమొగ్గ అయిపోతుంటావు. నిన్ను అలా చూస్తూ నేను పరవశంతో మురిసిపోతుంటాను..." అంటుంటే ఉషశ్రీ పసిబాలుడైపోయాడు. ఆ పసిబాలుడిని తన మరో అంకం మీద కూర్చోపెట్టుకున్నాడు విరించి. బాలమురళిని చూస్తూ... సంగీత త్రిమూర్తులు భక్తిపారవశ్యంతో ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అప్పుడు ఆ బ్రహ్మయ్య, 'త్యాగయ్యా! ఈ బాలుడు... నువ్వు రాసిన కీర్తనలకు శాశ్వతత్వం తీసుకువచ్చాడు. నీ జన్మ ధన్యమైంది. బాలగంధర్వుడు వీడు. ఆరేళ్లు నిండకుండానే నీ ఆరాధనోత్సవాలలో అద్భుతంగా పాడి అందరిచేత శభాష్ అనిపించుకున్నాడు. వాడు కారణజన్ముడు. ఏనాడూ పాఠశాలకు వెళ్లలేదు. అయితేనేం, కొత్త రాగాలు కనిపెట్టాడు. తిల్లానాలు రచించాడు. మీరంతా ఈ భూమి మీద యశఃకాయులమయ్యారంటే అందుకు వాడి గళమే కారణం. వాడు నిత్య బాలుడు. నీ రాముడిని పాంచజన్యం పూరించినట్లుగా పాడుతుంటే, శిశువులు, పశువులు కూడా పరవశించిపోయాయి. నీ రాముడిని వందల కీర్తనలలో కీర్తించాడు. అటువంటి వీడిని కీర్తించడానికి పదాలు వెతుక్కోవలసి వస్తోంది. కర్ణాటక సంగీతమంటే తమిళులదే అన్నట్లుగా ఉండేవారి దగ్గరకు వెళ్లి, నెగ్గుకొచ్చాడు. తన బాణీలో పాడుతుంటే, ప్రపంచమంతా రాగాలసాగరంలో తేలియాడుతూ, తాళాల పల్లకిలో ఊరేగుతూ, పల్లవుల శాఖల మీద ఊగిసలాడారు. ఉత్తరాదివారిని జుగల్‌బందీలో ఓడించాడు. అదీ వాడి ఘనత. ఏమి గాత్రం, ఏమి స్థాయి. ఇటువంటి వాడు ఒక్కడే పుడతాడు. చలన చిత్రాలలో నారద పాత్రను పోషించటమే కాదు, పాటలు కూడా పాడాడు.. అంటుంటే సరస్వతీదేవి బాలమురళిని తన ఒడిలోకి తీసుకుని గోరుముద్దలు తినిపించింది. నారదుడు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. ఏవో సమాచారాలు సేకరించటంలో తలమునకలైపోయి ఉండటం వల్ల వెంటనే వీరి గురించి గమనించలేకపోయాను. ఇప్పుడు గుర్తుకు వస్తోంది... ఆ ఘంటసాల అందరికంటె ముందుగా మన దగ్గరకు వచ్చేశాడు, ఆ తరువాత మనలను చేరినవాడు ఉషశ్రీ. ఇక చివరగా వచ్చినవాడు ఆ బాలమురళి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# దేవుని సొమ్ము దేనికోసం ఖర్చు చేయాలి!

దేవుని సొమ్మును ప్రజల అవసరాలు తీర్చటానికి ఖర్చు చేయవచ్చా? లేదా? అన్న చర్చ తిరుపతి నగరంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున జరుగుతున్నది. దేవుని సొమ్ము ప్రజల అవసరాలకు ఖర్చు చేయకూడదని గత అనేక ఏళ్లుగా బిజెపి అడ్డంకులు సృష్టిస్తున్నది. తిరుమల-తిరుపతి దేవస్థానం పాలక మండలి తిరుపతి అభివృద్ధికి తన బడ్జెట్‌లో ఒక శాతం నిధులు కేటాయించటం, తిరుపతి నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణకు టిటిడి బాధ్యత తీసుకోవటాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి కోర్టులో వ్యాజ్యాలు నడుపుతున్నది. ఇదే అంశంపై తెలంగాణకు చెందిన ఓ కేసులో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఉదరు ఉమేష్ లలిత్, మరో న్యాయమూర్తి ఎన్ రవీంద్ర భట్‌లు గతంలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 1863 దేవాదాయ చట్టాన్ని ఉదహరిస్తూ ఆలయాలకు అందే నిధులు ప్రజల నుంచి వచ్చినవే కాబట్టి అవి తిరిగి ప్రజలకే వెచ్చించాలని అన్నారు. సమాజం యొక్క పెద్ద అవసరాలను ప్రభుత్వమే కాకుండా ఆదాయం ఉన్న ఆలయాలు, మత సంస్థలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా తిరుమల-తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఢిల్లీలోని విద్యాసంస్థ గురించి, కళాశాలలు, వైద్య సంస్థల గురించి న్యాయమూర్తులు ప్రస్తావించారు. దేశంలో 9 లక్షల ఆలయాలు ఉండగా ప్రభుత్వ నియంత్రణలో 4 లక్షలు ఉన్నాయని సామాజిక అవసరాలు తీర్చటం ఆలయాల బాధ్యతగా ఉండాలని చెప్పారు. **శుచి, శుభ్రతకు బిజెపి అడ్డు**: ఇంటికొచ్చే ఎవరినైనా కాళ్లు, చేతులు కడుక్కుని లోపలికి రమ్మనటం ఆనవాయితీ. అలాంటిది తిరుపతి మీదుగా తిరుమలకు వెళ్లాల్సిన భక్తులకు అత్యంత శుభ్రంగా, పవిత్రంగా తిరుపతిని ఉంచటానికి టిటిడి తన నిధులను పారిశుధ్య నిర్వహణకు కేటాయింపులు చేస్తే బిజెపి అడ్డుపుల్ల వేసింది. తిరుపతి నగరాభివృద్ధికి ఒక శాతం నిధులను మున్సిపాలిటీకి కేటాయిస్తూ టిటిడి పాలక మండలి చేసిన తీర్మానంపై బిజెపి వ్యతిరేకిస్తూ అడ్డగోలు వాదనలు చేసింది. విశ్వహిందూ పరిషత్ ఎ.పి లోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల దగ్గర ధర్నాలకు పిలుపునిచ్చింది. ఈ పరిణామాలతో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసి టిటిడి చేసిన ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. తిరుపతి నగరానికి రోజుకు కనీసంగా లక్ష మంది భక్తులు వస్తుంటారు. గత ఏడాది పెరటాసి మాసం సందర్భంగా 5 లక్షల మంది తిరుమలకు వచ్చారు. వీరంతా తిరుపతి మీదుగా తిరుమలకు చేరుకోవలసిందే. ఇంత మంది భక్తుల విసర్జకాలు, వ్యర్థాలను నిర్వహించటానికి తమ శక్తి సరిపోవడం లేదని టిటిడి కూడా బాధ్యత తీసుకోవాలని స్థానిక మున్సిపాలిటీ టిటిడిని కోరింది. దీనికి



సానుకూలంగా టిటిడి స్పందించి భక్తులు తిరుగాడే ప్రాంతాల పారిశుధ్య పనుల బాధ్యతను తానే తీసుకుని, టెండర్లను పిలిచింది. దీనిని వ్యతిరేకిస్తూ బిజెపి భక్తుల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని కోర్టుకెక్కింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులతో పనులు ఆగాయి. ఈ చర్యతో దేవుని సొమ్ము ప్రజల కోసం ఖర్చు చేయటం సమంజసమా?! కాదా?! అన్న చర్చ ప్రారంభమైంది. 1987లో ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చొరవతో టిటిడి చట్టాన్ని పటిష్టం చేశారు. మిరాశి వ్యవస్థను (స్వామివారి ఆదాయంలో వాటాను పొందే బాపతు) రద్దు చేస్తూ టిటిడి నిధులు విద్య, వైద్యం, పారిశుధ్యం తదితరాలతో భక్తులు, యాత్రికుల అవసరాలు తీర్చే విధంగా చట్టంలో పలు అర్థవంతమైన మార్పులు చేశారు. 1986లో జస్టిస్ చల్లా కొండయ్య సిఫార్సుల మేరకు ఈ చట్టం రూపొందించబడింది. టిటిడి చట్టంలోని నాల్గవ ప్రకరణం, 7వ అంశంలో, 6(ఎ) సబ్‌క్లాజ్ 4లో నిధులను పారిశుధ్యం, విద్య, వైద్యం లాంటి పనులకు వెచ్చించవచ్చని స్పష్టంగా పేర్కొనబడింది. **దళితుల ఉపాధికి గండి** : తిరుపతిలో పారిశుధ్య పనులను అడ్డుకోవటం ద్వారా బిజెపి దళితులు, గిరిజనుల, మహిళలు ఉపాధికి గండి కొట్టింది. టిటిడి పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా మరో 1600 కుటుంబాలకు ఉపాధి ఏర్పడేది. 1600 మంది కార్మికులకు పని కల్పించటానికి అవసరమైన ఏర్పాట్లు జరిగిన నేపథ్యంలో ఈ వర్గాలకు బిజెపి ద్రోహం తలపెట్టింది. టిటిడి నిధుల ఖర్చు విషయంలో బిజెపి దాని అనుయాయ సంస్థలు మొదటి నుంచి యాగీ చేయటం అనవాయితీగా మారింది. ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు మిరాశీ వ్యవస్థను రద్దు చేస్తూ 1987లో చేసిన చట్టాన్ని బిజెపి వ్యతిరేకించింది. టిటిడి ఆదాయంలో కొంత భాగాన్ని మిరాశీలకు చెల్లించాల్సిందేనని, సాంప్రదాయకంగా వస్తున్న మిరాశీ వ్యవస్థను రద్దు చేయటానికి ఎన్‌టిఆర్ ప్రభుత్వానికి హక్కు లేదని బిజెపి వాదించింది. మిరాశీలకు అండగా నిలబడింది. 1988వ సంవత్సరంలో తిరుపతి భూగర్భ డ్రయినేజీ పనులకు రూ.25 కోట్లు అవసరమని, టిటిడి సమకూర్చాలని తిరుపతి మున్సిపాలిటీ అభ్యర్థించింది. టిటిడి సానుకూలంగా స్పందించి రూ.25 కోట్లు కేటాయిస్తూ తీర్మానించింది. బిజెపి, విహెచ్‌పిలు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టుకెక్కాయి. రూ.25 కోట్లు కాస్తా రూ.100 కోట్లు ఖర్చు అయ్యేంత కాలం కోర్టులలో వ్యాజ్యాలు నడిపి చివరకు విహెచ్‌పి ఓడిపోయింది. టిటిడి గెలిచింది. నాడు నిర్మించిన భూగర్భ డ్రయినేజి నిర్మాణం నేటికీ తిరుపతికి తోడ్పడుతున్నది. ఆఖరుకు బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్మార్ట్ సిటీ జాబితాలో తిరుపతి స్థానం సంపాదించింది. తిరుపతి నగరానికి సమీపంలో కరకంబాడి వద్ద టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని టిటిడి తీర్మానించగా నాటి ఇఒ ఐవైఆర్ కృష్ణారావు ద్వారా బిజెపి, విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్‌లు కోర్టుకెక్కి అడ్డుకున్నాయి. ఏళ్ల తరబడి వ్యాజ్యాలు నడిచి ఇప్పుడు తిరుపతికి 30 కి.మీ దూరంలోని వడమాలపేటలో స్థలాలు కేటాయించారు. బిజెపి పుణ్యమా అని ఉద్యోగులు ఉసూరుమంటున్నారు. తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలు తీరటానికి టిడిపి హయాంలో మున్సిపాలిటీ, టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్మాణం తలపెట్టిన గరుడ వారధి (ప్రస్తుతం శ్రీనివాస సేతు)ని బిజెపి అడ్డుకుని హైకోర్టు మెట్లెక్కింది. ప్రజాగ్రహంతో వెనక్కు తగ్గి తన పిల్‌ను ఉపసంహరించుకుంది. తిరుపతి రోడ్ల అభివృద్ధికి, ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల సౌకర్యాలు, వేతనాల పెంపుకు, విద్యా వైద్యానికి టిటిడి ఖర్చు చేయటాన్ని బిజెపి అడుగడుగునా వ్యతిరేకిస్తున్నది. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో డాక్టర్ పోస్టుల భర్తీకి టిటిడి నోటిఫికేషన్ విడుదల చేస్తే హిందూ డాక్టర్లను మాత్రమే రిక్రూట్ చేసుకోవాలని బిజెపి నానా యాగీ చేసింది. **బిజెపి రెండు నాల్కల ధోరణి**: 24 మందితో ఉన్న ప్రస్తుత టిటిడి బోర్డులో బిజెపి అనుకూలురు తొమ్మిది మంది ఉన్నారు. కర్ణాటక బిజెపి ఎంఎల్‌ఏ సైతం సభ్యునిగా ఉన్నారు. తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులు ఒక శాతం ఖర్చు చేయటానికి, పారిశుధ్య పనుల నిర్వహణకు వీరంతా అనుకూలంగా బోర్డులో తీర్మానం చేశారు. బోర్డులో ఉన్న బిజెపి సభ్యులు అనుకూలం. బోర్డు బయట ఉన్న బిజెపి వ్యతిరేకం. తిరుమల కొండపై బిజెపి వైఖరి ఒక రకంగా, కొండ కింద బిజెపి వైఖరి మరో రకంగా ఉండటాన్ని పలువురు విమర్శిస్తున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి టిటిడి నిధుల వినియోగంపై తిరుపతికి వచ్చి మరీ నిరసన తెలిపారు. బోర్డులోని బిజెపి సభ్యులు ఆమోదం తెలిపి మీరెందుకు వ్యతిరేకిస్తున్నారన్న దానిపై ఆమె నోరు మెదపలేదు. **సమరసతా ఫౌండేషన్ పేరిట బిజెపి దందా**: టిటిడిలో సమరసతా సేవ ఫౌండేషన్ పేరిట బిజెపి తన దందాను సాగిస్తున్నది. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయ నిర్మాణాలు, హిందూ ధర్మం ప్రచారం పేరిట కోట్లాది రూపాయల నిధులను ఈ ఫౌండేషన్ ఖర్చు చేస్తున్నది. ఇది అమరావతి కేంద్రంగా ఎపి, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఖర్చు చేస్తున్నది. ఐఏఎస్‌లుగా పని చేసి రిటైరయి ప్రస్తుతం బిజెపి నాయకులుగా చలామణి అవుతున్న ఐవైఆర్ క్రిష్ణారావు, దాసరి శ్రీనివాసులు వంటి వారు, విహెచ్‌పి, ఆర్‌ఎస్‌ఎస్‌లలో చురుగ్గా పని చేస్తూ రిటైరైన అధికారులు ఈ ఫౌండేషన్‌లో ఉన్నారు. వీరికి టిటిడి ఇప్పటికే కోట్లాది రూపాయలు సమర్పించుకున్నది. ప్రస్తుత ఇఓ ధర్మారెడ్డిని విహెచ్‌పి నేతలు ఇటీవల విహెచ్‌పి సమావేశాలకు పిలిచి మరీ సన్మానించారు. ధర్మారెడ్డి సేవలను ప్రశంసించారు. టిటిడి నిధులు ఆలయ నిర్మాణాలకు, హిందూ ధర్మ ప్రచారానికి మాత్రమే ఖర్చు చేయాలని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలు అదే పనిగా మాట్లాడుతున్నాయి. టిటిడి నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉన్నది. బిజెపి ఒత్తిడికి తలొగ్గి ప్రజోపయోగ పనుల నుంచి వెనక్కు మళ్లటం చారిత్రక తప్పిదమవుతుంది. ప్రస్తుత టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలోని పాలక మండలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, భక్తులకు మేలు జరిగే వ్యవహారాలలో వెనక్కు తగ్గకుండా అమలు జరపాలి.

# పేదలపై పెనుదాడి




కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తోంది. కష్టకాలంలో పేద ప్రజలకు ఎంతో కొంత అండగా ఉంటున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై పదేపదే చేస్తున్న దాడులే దీనికి నిదర్శనం. కొత్త సంవత్సరం తొలిరోజు నుండి అమలులోకి తీసుకు వచ్చిన ఆధార్ ఆధారిత ఉపాధి హామీ వేతన చెల్లింపుల విధానం ఈ దాడుల పరంపరలో తాజాది! ఈ విధానం వల్ల నిరుపేదల పొట్ట కొట్టడమే తప్ప మరెటువంటి ప్రయోజనం ఉండదని దాదాపు ఏడాది కాలంగా దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆందోళనను కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిన తీరు దుర్మార్గం. వామపక్ష పోరాటాల ఫలితంగా యుపిఎ ప్రభుత్వ హయాంలో అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టం గొంతు నులమడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చినప్పటి నుండి మోడీ ప్రభ్వుత్వం వ్యవహరిస్తోంది. ఏటికేడాది నిధుల కేటాయింపును తగ్గిస్తూ వస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ చట్టం కింద 60 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తే, సవరించిన అంచనాల్లో 33శాతం కేటా యింపులు తగ్గించినట్లు తేలిందంటే ఏ స్థాయిలో నిధులు కోత పెట్టారో అర్ధం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా పరిశ్రమలు మూత పడు తున్నాయి. ఉద్యోగ, ఉపాధి రంగం గతంలో ఎన్నడూ లేని విధంగా క్షీణిస్తోంది. ఫలితంగా ఉపాధి హామీ పనులకు డిమాం డ్ పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఉపాధి హామీ చట్టం అమలుకు భారీ ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు, పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తే కష్టాల్లో ఉన్న ప్రజానీకానికి ఊరట దక్కి ఉండేది. కానీ, మోడీ ప్రభుత్వానికి సామాన్యుల కష్టాలు, కన్నీళ్లు పట్టవు. నూతన విధానం ప్రకారం ఉపాధి హామీ చట్టం కింద పనులు చేస్తున్న వారి జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా, ఆధార్‌తో అనుసంధానమై ఉండితీరాలి. దీనితో పాటు బ్యాంకు ఖాతా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానమై ఉండాలి. అప్పుడే ఆధార్ సంఖ్య ఆర్థిక చిరునామాగా ఉపయోగపడుతుంది. మ్యాపింగ్ చేయడానికి వీలవుతుంది. మ్యాపింగ్ అయిన తరువాత మాత్రమే వేతనాలు చెల్లించడం సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియ సజావుగా జరగాలంటే క్షేత్ర స్థాయి వరకు వెళ్లి పనిచేసే అధికార యంత్రాంగంతో పాటు కీలకమైన మౌలిక సదుపాయాలు ఎంతో అవసరం. ఈ దిశలో అవసరమైన చర్యలు తీసుకోని కేంద్ర ప్రభుత్వం అదే సమయంలో పెద్ద సంఖ్యలో కార్మికులను అనర్హులుగా ప్రకటించి చేతులు దులుపుకుంటోంది. అధికారిక లెక్కల ప్రకారమే దేశ వ్యాప్తంగా 25.25 కోట్ల మంది ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకోగా వీరిలో దాదాపు 10 కోట్ల మందిని అనర్హులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి యుపిఎ హయాంలో రూపొందించిన ఉపాధి హామీ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనులు చూపించి తీరాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదే! ఒక్కరిని కూడా అనర్హులుగా ప్రకటించడానికి కానీ, పనులు లేవని చెప్పడానికి కానీ వీలు లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే పనిని పొందడాన్ని ఒక హక్కుగా ఈ చట్టం మార్చింది. ఈ హక్కును కూడా మోడీ సర్కారు నీరుగార్చింది. రకరకాల నిబంధనలు చేర్చి పొట్టకొట్టడమే లక్ష్యంగా వ్యవహరించింది. అర్హులుగా గుర్తించిన మిగిలిన వారికైనా పనులు ఇస్తోందా అంటే అదీ లేదు. కేంద్ర ప్రభుత్వం అర్హులుగా ప్రకటించిన 14.35 కోట్ల మందిలో దాదాపుగా 12.7శాతం (దాదాపుగా 1.80 కోట్లు ) మంది బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో అనుసంధానం కాలేదు. కాబట్టి వీరు కూడా నూతన విధానం కింద అనర్హులుగానే లెక్క! వీరికి పనులు చూపించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోనుంది. వీరి జీవనం ఎలా అన్న ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి కేంద్రం సిద్ధపడటం లేదు. మానవ జీవనాన్ని సులభతరం చేయాల్సిన నూతన.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్



భీమవరం, జనవరి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : రాజకీయాల్లో విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి మాత్రమే సాధ్యమైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక త్యాగరాజ భవనంలో గురువారం పెన్షన్ల పెంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను 250 చొప్పున పెంచుకుంటూ మూడు వేలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రికి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని పేర్కొన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదేళ్ల కాలంలో ఒక్క హామీని కూడా ఆయన అమలు చేయలేదని అందుకే 2019 ఎన్నికలలో ప్రజలు 23 సీట్లకు మాత్రమే తెలుగుదేశం పార్టీని పరిమితం చేశారని అన్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలో ఒక్క భీమవరంలోనే ఏడాదికి 40 కోట్ల రూపాయల నగదును పెన్షన్ రూపంలో ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. గతంలో చంద్రబాబు హయంలో 75 రూపాయల పెన్షన్ కోసం లబ్ధిదారులు జన్మభూమి కమిటీలలో దరఖాస్తులు చేసుకున్న నేపథ్యంలో ఒక్క పెన్షన్ కూడా ఆయన పెంచలేదని కానీ నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చంద్రబాబు పాలనలో 65 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇస్తామని నిబంధనలు పెట్టారని కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు కాబట్టి 65 సంవత్సరాల పరిమితిని 60 సంవత్సరాలకు కుదించి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న వెంటనే పరిశీలన అనంతరం వారికి కొత్తగా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని దీనిలో భాగంగా తాజాగా 418 మంది కొత్తవారికి పెన్షన్ మంజూరయిందని తెలిపారు. చంద్రబాబు పాలనలో పెన్షన్ అందుకోవడానికి లబ్ధిదారులు ఎండనక, వాననక పంచాయతీ కార్యాలయాల వద్ద ఎదురుచూసేవారని, కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా వాలంటీర్లచే ప్రతి నెల 1వ తేదీన సూర్యోదయంకు ముందే పెన్షన్లను ఇంటింటికి వచ్చి అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. చంద్రబాబు అనేక పార్టీలతో కలిసి జతకట్టి ప్రజలను మరోసారి మోసం చేయడానికి అనేక హామీలను ఇస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడిది జాన్సన్, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, కామన నాగేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, కోడె యుగంధర్, గూడూరి ఉమాబాల, కొల్లి ప్రసాద్, మాదిరెడ్డి శ్రీనివాస్, నల్లం రాంబాబు, ముద్దల కరుణ్ కుమార్, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, అల్లూరి నాగవల్లి , సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చాలీచాలని జీతాలు కష్టాలతో ఆశ వర్కర్స్



ప్రజా పాలన ప్రతినిధి కాశినాయన మండలం కడప జిల్లా.. కాసినాయినాయిన మండలంలోని ఆశా కార్యకర్తలకు 15 వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు ప్రభుత్వసెలవులు,సంక్షేమ పథకాలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. అయితేప్రభుత్వం ఆశాకార్యకర్తలకు10వేలు వేతనంలో నెలకు 3 వేలు డ్యూటీ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.టిఏ, డిఎలుచెల్లించటం లేదన్నారు.24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందన్నారు.టైమింగ్స్, సెలవులు లేవు. వర్క్ టెన్షన్లో అనారోగ్యంపాలై చనిపో తున్న వారి సంఖ్య పెరుగుతోంద న్నారు.చనిపోయిన వారికి ఎటు వంటి ఎక్స్ గ్రేషియో చెల్లించడం లేదని,ఆశాలకు సంబంధం లేని టెక్నికల్ వర్క్, ఎన్ సిడిసి సర్వేలు లాంటి పనులుచేయిస్తున్నారన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయించడంతో పనిభారం పెరిగింద న్నారు. ఆన్లైన్ పనివలన సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంద న్నారు.ఆశా వర్కర్స్ గర్భవతులుగా ఉన్నప్పటికీ ప్రసవ సమయం వరకు డ్యూటీ చెయ్యాల్సివస్తున్నదన్నారు. ఆశాలకు మెటర్నటీ లీవ్ వర్తింప చెయ్యటం లేదన్నారు. అనారోగ్యం పాలైనా సెలవులు ఇవ్వడం లేద న్నారు.ప్రభుత్వం నాసిరకమైన సెల్ ఫోన్స్ సప్లై చేయటంతో అవి ఏమాత్రం పనిచేయడం లేదన్నారు. దీర్ఘకాలంగా సేవలందించిన ఆశా లకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రిటైర్ చేస్తున్నారన్నారు.అర్హత కలిగిన ఆశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయటం లేదన్నారు. ఈ సమస్యలపై అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చి ఉన్నా ము. కానీ ఫలితం లేదన్నారు. ఆశాలకు సంబందం లేని ఆన్ లైన్ పనులు చేయించరాదన్నారు. పని భారాన్ని తగ్గించాలన్నారు ప్రభుత్వ శెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ అమలు చెయ్యాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి. 62 సంవత్సరాల రిటైర్మెంట్ ఆశాలకు కూడా వర్తింప చెయ్యాలని,కోవిడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన ఆశా లకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వా లని, కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ఎన్ హేచ్ఎం నిబంధనల ప్రకారం 1000నుండి 1200ల జనాభాకు ఒక ఆశా వర్కర్ నునియమించాలని,ప్రభుత్వసంక్షేమ పథకాలు వర్తింపచెయ్యాలని,4జి సిమ్ లు సపోర్ట్ చేసే నాణ్య మైన సెల్ ఫోన్స్ ఇవ్వాలని కోరారు..గౌరవ వేతనం ఒకేసారి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలోఆశా కార్యకర్తలుడాక్టర్ ప్రశాంతి గారికి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతా సావిత్రి బాయ్ పూలే త్యాగం మరువలేనిది: బి. పుష్పరాజ్



నందిగామ జనవరి 4 ప్రజా పాలన ప్రతినిధి సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో దీక్ష కళా శా ల ప్రాంగణంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి పుష్పరాజ్ మాజీ విద్యాశాఖ అధికారి కుమార్ బహుజన సేవా సమితి అధ్యక్షులు సూర్యం తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కా ర్యక్రమంలో భాగంగా పలువురు ఉపాధ్యాయినిలకు ఘన సత్కారం చేశారుఈ సందర్భంగా పుష్పరాజుమాట్లాడుతూ,సమాజంలో అనేక రుగ్మతల మీద, కు ల వివక్షత మీద, నిరక్షరాస్యత మీద, స్త్రీ విద్య మీద, హక్కుల కోసం పోరాడిన దీశాలని అన్నారు. అనాథ ల కోసం, అభాగ్యుల కోసం, ఎన్నో శరణాలయాలు, విద్యాలయాలు, ఏర్పాటు చేసి స్త్రీ జనోద్ధారణ కోసం నిరంతరం పాటుపడిన సావిత్రిబాయి పూలే త్యాగం భారత సమాజం మరిచిపోనిదని ఈ సందర్భంగా కొ నియాడారు. అలాగే, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొ ని, అనేక ఉద్యమాలు నిర్వహించి, ఆధునిక మహిళ లు అనుభవిస్తున్న అనేక హక్కులు రావడంలో సా విత్రి బాయ్ పూలే పాత్ర విస్మరించలేనిదని,వర్గాలు లే ని, అసమానతలు లేని సమసమాజం కోసం ఆమె క లలు కన్నారనీ, ఆమె ఆశించన సమసమాజ స్థాపన కోసం అందరు కృషి చేయాలనీ ఈ సందర్భంగా పుష్ప రాజ్ కోరారువిశిష్ట అతిధిగా స్నేహ క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీ కె జడ్ ఎస్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ ప్రథ మ స్త్రీవాద సంస్కర్తగా మహిళా విద్య హక్కుల గురిం చి మాట్లాడి తాను ఆచరించి, వారికోసం జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి మాతా సావిత్రి బా యి అని విద్యార్థినులందరూ ఆమె జీవితాన్ని అధ్య యనం చేసి ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమం లో ఆంధ్ర బ్యాంకు పూర్వ ఎ జి ఎం శ్రీ ఆదిమళ్లబాపూజీ , జాషువా కళాపీఠం వ్యవస్థాపకు లు శ్రీ కోట శామ్యూల్ రవీంద్ర , విశ్రాంత రిజిస్ట్రార్ కో ట దేవదాసు, బహుజన జె ఎ సి నాయకులు శ్రీ మ త్తయ్య,పౌర సమాజ సేవా సమితి నాయకులు హను మంతరావుబహుజన సేవా సమితి నాయకులు, య రగొర్ల రామారావు, మేకల దుష్యంత్,బి రాజశేఖర్, కో ట తంబీ,దీక్ష కాలేజీ ప్రిన్స్ పాల్ అనీఫ్ సదరు కా లేజీ సి బ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు



చిట్టినగర్, ప్రజాపాలన ప్రతినిధి: బి సి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు చిట్టినగర్ నగరాల మహాలక్ష్మి అమ్మవారి కళ్యాణమండపం లో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకల ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు బి సి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ఎన్ వి రావు ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు యాదవ్ అధ్యక్షత వహించారు నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయిని అగ్రవర్ణాల ఆధిపత్య కులాలవారు ఆమెను ఎన్నో విధాలుగా అవమానాలకు గురి చేసిన ఆమెకు ఎదురైనా సమస్యలను ఓర్పుతో అన్ని సమస్యలను ఎదుర్కొంటూ అట్టడుగు వర్గాల మహిళల విద్య కొరకు కృషి చేశారని అన్నారు ప్రారంభ ఉపన్యాసకులు రాష్ట్ర అధ్యక్షులు మాజీ డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటి భారతీయ మహిళ ఉపాధ్యాయిని అని ఆమె ఎన్నో అవమానాలకు గురై మహిళలకు అణగారిన వర్గాల వారికి విద్యను బోధించిన మహానుభావురాలు అని అన్నారు ముఖ్య అతిథులు విజయ నర్సింగ్ కళాశాలల అధినేత తర్రి అర్జునరావు యాదవ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త పరోపకారి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని మరియు కవయిత్రి భారతదేశంలోని బ్రిటిష్ పాలనలో దిగువ కులాల మహిళలకు అణగారిన ప్రజలకు విద్యను అందించడంలో ఆమె చేసిన కృషి వల్లనే ఈరోజు మహిళలందరూ తల ఎత్తుకు బ్రతుకుతున్నారు అని ఆమె అందరికీ ఆదర్శనీయం అని అన్నారు జనసేన అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జ్ అయిన పోతిన మహేష్ పాల్గొని తన భర్త దగ్గరే విద్యనభ్యసించి పేడ నీళ్ల టమాటాలు కోడిగుడ్లతో కొట్టి విద్యాలయాలకు వెళ్లకుండా అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ ఆమె పట్టుదలతో మహిళల విద్య కొరకు కృషి చేసిందని అనేక పాఠశాలలో స్థాపించి సేవ చేసిన మహనీయురాలు అని కొనియాడారు దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి మాజీ అధ్యక్షులు పైలా సోమినాయుడు మాట్లాడుతూ జనాభాలో అధిక శాతం బీసీలు ఉన్నప్పటికీ వారికి సరైన రాజకీయ అవకాశాలు లేవని ఎప్పుడైతే బీసీలందరూ అభివృద్ధి చెందుతారు అప్పుడే సావిత్రిబాయి పూలే కోరిక నెరవేరుతుందన్నారు పరవస్తు చిన్నయ్య సూరి పీఠం అధ్యక్షులు టి శోభనాద్రి మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జునరావు యాదవ్ చిట్టి నగర్ గుడి కోశాధికారి పిళ్ళ. బీసీ ఐక్యవేదిక వ్యవస్థాపకులు జోగి నాగేశ్వరరావు ప్రముఖ న్యాయవాది పిళ్ళ. రవి బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బుద్ధ. నాగేశ్వరరావు ఆల్ తెలుగు ప్రజా పార్టీ యూత్ ప్రెసిడెంట్ నమ్మి కిరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది అనంతరం వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి పదిమంది ఉపాధ్యాయిని లను ఎంపిక చేసి సత్కరించి సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డులను అందచేయడం జరిగింది ఎంపికైన ఉపాధ్యాయునిలు జి. మల్లేశ్వరి ఎస్ కే. షకీలా బేగం డి. సురేఖ బి. జోజి కుమారి బి. కరుణ పి. భవాని కే. లలిత వి. సోని వి. వరలక్ష్మి వై. పద్మ టీచర్ ను సత్కరించారు అనంతరం పేదలకు 200 దుప్పట్లను 100 చీరలను పంపిణీ చేయడం జరిగింది

# 3 వేల పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జనవరి 4 ప్రజా పాలన ప్రతినిధి గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల స్థాయిలో వైయ స్ఆర్ పెన్షన్ కానుకలను శాసనసభ్యులు జగన్ మో హన్ రావు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశా రుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గా ల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎ న్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను రూ.3 వేలకు పెంచారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే వాలంటీర్లు ఇంటికొచ్చి పెన్షన్లు ఇస్తున్నారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలిచార న్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయా లంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపిం చాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక పింఛను మొత్తాన్ని ఇచ్చి ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని.. అది కేవలం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు
























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్
హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# వారసులకు లైన్ క్లియర్...





తిరుపతి, జనవరి 4, :ఉమ్మడి చిత్తూరు జిల్లా పాలిటిక్స్‌లో వాళ్ళిద్దరూ రాజకీయాల్లో గురు శిష్యులు. అయితే ఒక్కసారిగా 2024 సార్వత్రిక ఎన్నికలకు దూరం అయ్యారు. ఇప్పుడు వాళ్ళ తనయులను రాజకీయ వారసులుగా వైసీపీ గుర్తించింది. తండ్రులను పక్కన పెట్టి తనయులను సమన్వయకర్తలను చేసింది. తిరుపతి జిల్లాలో ఆ ఇద్దరు యువ నాయకులకు పార్టీ బాధ్యతలను అప్పజెప్పిన వైసీపీ అధిష్టానం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో బరిలోకి దింపాలని యోచిస్తోంది. కొత్త వారిని రాజకీయ వారసులుగా తెర మీదికి తెచ్చింది. తిరుపతి జిల్లా రాజకీయాల్లో గురు శిష్యులుగా ఉన్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 2024 ఎన్నికల్లో కొడుకులను గెలిపించుకునేందుకు కష్టపడాల్సి వస్తోంది. తిరుపతి జిల్లా నుంచి నుంచి ఇద్దరు రాజకీయ వారసులకు వైసీపీ అధిస్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇది అనివార్యం అయ్యింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించింది వైసీపీ హై కమాండ్. తాజాగా ప్రకటించిన 27 మంది అభ్యర్థుల జాబితాలో చోటు కల్పించింది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయులుగా రాజకీయాల్లో దూకుడును ప్రదర్శిస్తున్నారు భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. వారి సేవలను గుర్తించిన వైసీపీ తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల సమన్వయకర్తలుగా ప్రకటించింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి ఎమ్మెల్యేగా రెండోసారి విజయం సాధించిన భూమన కరుణాకర్ రెడ్డి ఇక ఇవే ఆఖరి ఎన్నికలని ప్రకటించడం, ఆ తర్వాత వారసుడిగా భూమన అభినయ్ తిరుపతి రాజకీయాల్లో కీలకం అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన భూమన అభినయ్ అభివృద్ధిలో కీలకంగా మారారు. తిరుపతి మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం యజ్ఞంలా చేపట్టిన అభినయ్ తిరుపతి నగర అభివృద్ధిలో జనంలో మార్కులు కొట్టేసే ప్రయత్నం చేశారు. గత ఆరు నెలల క్రితమే తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దూకుడు పెంచిన అభినయ్ తిరుపతి పాలిటిక్స్ లో కీలకమయ్యారు. టీటీడీ చైర్మన్ గా భూమన కరుణాకర్ రెడ్డి అయ్యాక తిరుపతి అభివృద్ధి పరుగులు పెట్టించడంలో అభినయ్ కీలక పాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలోనే వైసీపీ అధిష్టానం నిర్వహించిన రీజినల్ కోఆర్డినేటర్ల సమీక్ష లోనే తిరుపతి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి భూమన అభినయ్ పేరును ప్రకటించింది. ఇప్పుడు అధికారికంగా భూమన అభినయ్ రెడ్డిని తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్తగా ప్రకటించింది. ఇక తిరుపతి జిల్లాలో మరో రాజకీయ వారసుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వైసీపీ అధిష్టానం గుర్తించింది. ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సీఎం జగన్ టీమ్‌గా పనిచేసేందుకు సిద్ధం కావడంతో 2024 సార్వత్రిక ఎన్నికలకు దూరమవుతున్నట్లు ప్రకటించి కొడుకును ఆశీర్వదించమని మోహిత్ రెడ్డిని తెరమీదకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగానే ముందుచూపుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుపతి రూరల్ ఎంపీపీగా ఏకగ్రీవ ఎన్నికకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పావులు కదిపారు. అంతేకాకుండా తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా తన పదవీకాలం ముగియడంతో గత ఏడాది తుడా చైర్మన్ గా కూడా మోహిత్ రెడ్డి కి సీఎం జగన్ ఆశీస్సులతో అవకాశం కల్పించారు. తుడా చైర్మన్ గా టీటీడీ పాలక మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అవకాశం కల్పించిన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన వారసుడిగా కొడుకుకు రెడ్ కార్పెట్ వేయించారు. ఒకవైపు పొలిటికల్ పవర్ తో పాటు గన్ మెన్ సౌకర్యం ఉన్న రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో గడపగడపకు వెళుతున్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దూకుడును గుర్తించిన వైసీపీ అధిష్టానం చంద్రగిరి సమన్వయ కర్తగా అవకాశం కల్పించింది. ఈ మేరకు తిరుపతి జిల్లాలో ఇద్దరికీ రాజకీయ వారసత్వాన్ని అప్పజెప్పిన వైసీపీ అధిష్టానం అసెంబ్లీకి పంపేందుకు సిద్ధమైంది.

## బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీలో భాగంగా టిడిపి జనసేన సమావేశం



కారంపూడి... జనవరి04...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రజల లో చైతన్యం నింపి టీడీపీ జన సేన కూటమి విజయానికి కృషి చేయాలని టీడీపీ జనసేన నాయకులు కోరారు. మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వములో గురువారం కారంపూడి మండల టీడీపీ కార్యాలయంలో జరిగిన బూత్ కమిటీ కన్వీనర్ ల సమావేశంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ మహిళలకు,రైతులకు,యువత కు,బీసీ లకు అండగా నిలిచేలా టీడీపీ,జన సేన మేనిఫెస్టో లో ఉన్న పథకాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం నింపి రానున్న ఎన్నికలలో విజయం సాధించే వరకూ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ జన సేన కూటమి విజయం తథ్యం అని అన్నారు.జన సేన మండల అధ్యక్షులు కేశనపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు లేవు అభివృద్ధి లేదు అని అన్నారు.ఇచ్చిన ఒక్క వాగ్ధానం కూడా అమలు చేయని చేతగాని ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల టీడీపీ అధ్యక్షులు చప్పిడి రాము,పట్టణ అధ్యక్షులు కటికలా బాలకృష్ణ,తండా మస్తాన్ జాని,మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల రత్తయ్య,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు,క్లస్టర్ ఇంఛార్జి లు చిరుమామిళ్ళ శ్రీను, కోదటి ప్రభాకర్,తండా జాని బాషా,బొల్నేది మల్లిఖార్జున,కర్నాటి మహేష్,కొండపల్లి రవిజన సేన నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రఘువీరా... కనవేమిరా...?



అనంతపురం, జనవరి 4, : ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో అన్ని పార్టీలూ తమ అభ్యర్థులను సిద్ధం చేస్తున్నాయి. ప్రధానంగా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలై ఉన్నాయి. ఈసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రయత్నిస్తుండగా, వైసీపీ మరోసారి పవర్‌లోకి వచ్చేందుకు ఎడాపెడా అభ్యర్థులను మార్చేస్తుంది. అయితే కొన్ని చోట్ల కాంగ్రెస్ కూడా ఈసారి పట్టుబిగించేందుకు సిద్ధమవుతుంది. అందులో కల్యాణదుర్గం నియోజకవర్గం ఒకటి. ఈసారి మరలా కాంగ్రెస్ నుంచి రఘువీరారెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. అయితే రఘువీరారెడ్డి పోటీ చేస్తే ఎవరికి లాభం? ఎవరికి నష్టం అన్న చర్చ జరుగుతుంది. కల్యాణదుర్గం నియోజకవర్గంలో నేతలు ఎక్కువే. అలాగే పార్టీలో అసంతృప్తులూ మామూలుగా ఉండవు. అది వైసీపీలో కావచ్చు. ప్రతిపక్ష టీడీపీలో కావచ్చు. రెండు పార్టీల్లో గ్రూపుల గోలకు కొరత లేదు. టిక్కెట్ల కోసం ప్రయత్నించేవాళు ఎక్కువ మంది ఉన్నట్లే.. ఒకరికి టిక్కెట్ దక్కితే మరొకరు సహకరించుకోని పరిస్థితి కూడా ఈ నియోజకవర్గంలోనే చూస్తాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రస్తుతం మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఈసారి ఆమెకు టిక్కెట్ ఇవ్వబోమని అధినాయకత్వం తెలిపింది. ఉషశ్రీ చరణ్ ను పెనుకొండకు పంపాలని డిసైడ్ అయింది. దీంతో కల్యాణదుర్గం నుంచి శంకరనారాయణను పోటీకి దింపే అవకాశాలున్నాయి. మరోవైపు తెలుగుదేశం పార్టీలోనూ కల్యాణదుర్గం నియోజకవర్గంలో గ్రూపులున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరితో టీడీపీ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడుల మధ్య విభేదాలున్నాయి. ఇద్దరూ మరోసారి సీట్ల కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఎవరికి సీటు ఇస్తారన్న దానిపై ఇంత వరకూ క్లారిటీ రాలేదు. ఒకరికి సీటు ఇస్తే మరొకరు సహకరించుకునే పరిస్థితి సైకిల్ పార్టీలో లేదు. అనేక సార్లు రెండు గ్రూపులు కొట్టుకున్నాయి. ఈ నియోజకవర్గం టీడీపీకి పెద్ద తలనొప్పిగా మారింది. టీడీపీకి బలమైన నియోజకవర్గమిది. టీడీపీ ఆవిర్భవించాక ఐదు సార్లు విజయం సాధించింది. 2014లో ఇక్కడ టీడీపీ గెలిచినా.. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయింది. అందుకోసమే ఈసారి ఇక్కడి నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై ఇంకా పార్టీ అధినేత నిర్ణయం తీసుకోలేదు. ఈ పరిస్థితుల్లో కల్యాణదుర్గం నుంచి కాంగ్రెస్ మాజీ పీ?సీసీ చీఫ్ రఘువీరారెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. ఆయన కాంగ్రెస్ నుంచి 2009లో గెలుపొందారు. అప్పుడు మంత్రిగా పనిచేసిన రఘువీరారెడ్డి చేసిన అభివృద్ధి పనులు తిరిగి ఆయనను గెలిపిస్తాయన్న నమ్మకంతో ఆ పార్టీ ఉంది. దీంతో పాటు రఘువీరారెడ్డి గత కొంతకాలంగా తన సొంత గ్రామంలోనే ఉంటూ అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. నీలకంఠాపురంలో ఆలయాలను నిర్మించడమే కాకుండా అక్కడే నివాసం ఏర్పరుచుకుని సాదాసీదా జీవితం గడుపుతుండటం ఆయనకు ప్లస్ అవుతుందని చెబుతున్నారు. బీసీ కావడంతో అదనపు అడ్వాంటేజీ అవుతుంది. దీంతో రఘువీరారెడ్డి పోటీ చేస్తే టీడీపీకి లాభమా? లేదా వైసీపీకి లాభమా? అన్న చర్చ మొదలయింది. మరోసారి రఘువీరారెడ్డి కల్యాణదుర్గం నుంచి పోటీ చేయడం ఖాయమని చెబుతుండటంతో ఈ సీటు రాష్ట్రంలోనే హాట్ సీటుగా మారనుంది.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ మ్యాచ్ లో విన్నర్ గోకవరం ప్రెస్ క్లబ్



గోకవరం ప్రజా పాలన జనవరి 4: తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం గోకవరం లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక డ్రైవర్స్ కాలనీ నందు క్రికెట్ పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో గోకవరం ప్రెస్ క్లబ్ వర్సెస్ లోకల్ టీం తలపడ్డారు టాస్ గెలిచిన లోకల్ టీం బ్యాటింగ్ ఎంచుకున్నారు 8 ఓవర్లతో ప్రారంభమైన మ్యాచ్ రసవత్రంగా సాగింది తోలత బ్యాటింగ్ చేసి 8 ఓవర్లులో 47 రన్స్ చేయగా తదుపరి ప్రెస్ క్లబ్ టీం ఎనిమిది ఓవర్లో 49 రన్స్ చేసి గెలుపొందారు. ఈ మ్యాచ్ లో ప్రెస్ క్లబ్ సభ్యులు పోటీలో ఉత్సాహం కనబరిచారు స్కోరును చేజింగ్ చేసి విన్నర్ అయ్యారు. ముందుగా క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన ది గోకవరం ప్రెస్ క్లబ్ టీం సభ్యులను పంచాయతీ సెక్రెటరీ టంకాల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సచివాలయం ఒకటి రెండు పరిధిలో గెలిచిన టీం తో ప్రెస్ క్లబ్ టీం తలపడి క్రికెట్ మ్యాచ్ గెలిచారని చెప్పారు ఈ సందర్భంగా గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టు లోకల్ టీంకు జరిగిన క్రికెట్ మ్యాచ్లో ప్రెస్ క్లబ్ టీం సభ్యులు అన్యూహంగా పోరాడి గెలుపొందారు అని ఆటలో ప్రతిభ కనబరిచారని తెలిపారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు...

## బెజవాడ బ్రదర్స్ స్వయంకృత అపరాధం





విజయవాడ, జనవరి 4, :అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపిక చేస్తోన్న ఆ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి విజయవాడలో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఝలక్ ఇచ్చారు. ఇద్దరు ఎమ్మెల్యేల్లో ఒకరి టిక్కెట్ గల్లంతైతే మరొకరికి స్థాన చలనం తప్పలేదు. దీనికి వారి స్వయంకృతమే కారణమని ప్రచారం జరుగుతోంది. వైసీపీ నియోజక వర్గాల సమన్వయకర్తల మార్పులు చేర్పుల్లో విజయవాడలో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ తగిలింది. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్‌ను సెంట్రల్ నియోజక వర్గానికి మార్చారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు టిక్కెట్ నిరాకరించారు. టిక్కెట్ దక్కిన వెల్లంపల్లికి సంతోషం దక్కలేదు. సీటు కోల్పోవడంతో మల్లాది విష్ణుకు భంగపాటు తప్పలేదు. మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరు 2009 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. విష్ణు కాంగ్రెస్ పార్టీ తరపున గెలిస్తే, వెల్లంపల్లి ప్రజారాజ్యం నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014ఎన్నికల్లో ఇద్దరూ ఓడిపోయారు. 2019లో ఇద్దరు మళ్లీ వైసీపీ నుంచి గెలిచారు. సామాజిక సమీకరణల్లో భాగంగా వెల్లంపల్లికి మంత్రి పదవి కూడా దక్కింది. విష్ణు కూడా మంత్రి పదవి ఆశించినా బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మంత్రి వర్గ విస్తరణలో చోటు దక్కుతుందని భావించినా నిరాశ తప్పలేదు. వెల్లంపల్లి, మల్లాది విష్ణులపై విజయవాడలో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత మూటగట్టుకున్నారు. మంత్రి పదవి దక్కిన తర్వాత వెల్లంపల్లి సొంత సామాజిక వర్గం తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నారు. రకరకాల కారణాలతో విజయవాడ వ్యాపార వర్గాల్లో వెల్లంపల్లిపై అసంతృప్తి పెరిగిపోయింది. సొంత సామాజిక వర్గంపై వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక అవినీతి ఆరోపణలు ఉన్న వారిని ప్రోత్సహించడం, నామినేటెడ్ పదవుల్లో క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారికి చోటు కల్పించడం, కాల్ మనీ వ్యాపారాలు చేసే వారికి అండగా నిలవడం వంటి విమర్శలు తీవ్రమయ్యాయి. నాలుగున్నరేళ్లలో నియోజక వర్గంలో పెద్దగా అభివృద్ధి చేయలేకపోవడం మైనస్‌గా మారింది. టౌన్ ప్లానింగ్ విభాగాన్ని చెప్పు చేతల్లో పెట్టుకుని నిర్మాణదారులపై వేధింపులకు పాల్పడ్డారనే విమర్శలు ఉన్నాయి. కార్పోరేషన్‌లో చీఫ్ ప్లానర్‌గా సుదీర్ఘ కాలం తన అనుచరుడిని ఉంచడం ద్వారా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. వెరసి స్థానికంగా ఆయన గెలవడం ఖాయమని తెలిసి మరో నియోజక వర్గానికి మార్చాల్సి వచ్చిందని చెబుతున్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుపై కూడా తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. నగరంలో కార్పొరేషన్ కోట్ల రుపాయల ఖర్చుతో నిర్మించిన ఫుడ్ కోర్టులో స్టాళ్లకు అనుమతుల విషయంలో విష్ణుపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు వచ్చాయి. రైతు బజార్లలో స్టాళ్ల కేటాయింపులో సైతం ఎమ్మెల్యే జోక్యం చేసుకున్నారని ప్రచారం జరిగింది. ఇళ్ల నిర్మాణం, టౌన్ ప్లానింగ్ అనుమతుల విషయంలో ఎమ్మెల్యే అనుచరుల తీరుతో సామాన్య ప్రజలు విసిగిపోయారు. ఇక కార్పొరేషన్‌లో ఆధిపత్య పోరు కూడా విష్ణుపై వ్యతిరేకత పెరగడానికి కారణం అయ్యింది. సెంట్రల్ నియోజక వర్గం పరిధిలోని డివిజన్ల కార్పొరేటర్లలో కొందరు నేరుగా వైసీపీ కీలక నేతల వ్యాపారాల్లో భాగస్వాములుగా ఉండటం కూడా విష్ణు అవకాశాలను గండికొట్టింది. గత ఎన్నికల్లో కేవలం 25ఓట్లతో గెలిచిన అభ్యర్థి కావడంతో ఈసారి గెలవడం కష్టమేనని భావించి టిక్కెట్ నిరాకరించినట్టు చెబుతున్నారు.

## బద్వేల్ నియోజకవర్గంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీని ఆదరించండి.

### పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య పిలుపు




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల రాజ్యాధికారమే లక్ష్యంగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ బద్వేల్ నియోజకవర్గం లో ప్రజా సేవ చేయుటకు సిద్ధంగా ఉందని పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య తెలిపారు,గురువారం బద్వేల్ లో ముండ్లపాటి పిచ్చయ్య మాట్లాడుతూ, బద్వేల్ నియోజకవర్గం లో 2008 వ సంవత్సరం తిరుపతి నందు డిలిమిటేషన్ జరిగే సందర్భంలో బద్వేల్ ప్రాంత అగ్రకులస్తులు డిలిమిటేషన్ లో పాల్గొని తమ ప్రాంతంలో చర్చిలు ఎక్కువగా ఉన్నాయని చర్చికి వెళ్లేవారు ఎస్సీలు కాదని చర్చిలకు వెళ్లే వారంతా బీసీలని వాదించడం జరిగిందని ఆ సందర్భంలో బద్వేల్ ప్రాంతం లో కొంతమంది దళిత నాయకులు ఢిలిమిటేషన్ లో పాల్గొని కులాల పరంగా మాల మాదిగలు బద్వేల్ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని గవర్నమెంట్ ఇప్పటికీ కూడా ఎస్సీలకు కుల సర్టిఫికెట్లు ఇస్తుందని కావున బద్వేల్ ప్రాంతాన్ని ఎస్సీ రిజర్వుడ్ చేయాలని కోరడం జరిగిందన్నారు,అందుకు డిలిమిటేషన్ బద్వేల్ ప్రాంతంలో ఎస్సీలు అధికంగా ఉన్నందున బద్వేల్ ప్రాంతాన్ని ఎస్సీ రిజర్వుడ్ గా కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. బద్వేల్ ప్రాంతం రిజర్వుడు అయినందున మొదటగా ఎమ్మెల్యేగా కమలమ్మ పోటీ చేసి గెలిచారన్నారు, తదనంతరం జయ రాములు, వెంకటసుబ్బయ్య ,ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని కానీ బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని దళితవాడలు అభివృద్ధి మార్గంలో దూసుకుపోతాయని ఆశించామన్నారు తాము ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు,స్వతంత్ర ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ లేదని అందుకు బద్వేల్ ప్రాంతంలో బహుజనులంతా ఒక తాటిపైకి రావాలని ఎస్సీ కాలనీలు అభివృద్ధి చేయుటకు ముందుకు వచ్చిన వారిని రాబోవు ఎన్నికలలో గెలిపించుకోవాలని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు, నేటికి కొన్ని గ్రామాలలో మౌలిక వసతులు లేకపోవడం దళితులకు చెందిన భూములను స్థలాలను కూడా కబ్జా చేసి దళితులకు తీరని ద్రోహం చేస్తున్నారని ఈ విషయంలో మనమంతా ప్రశ్నించకపోతే ఎస్సీలకు న్యాయం జరగదన్నారు,ఇప్పటికైనా దళితుల సమస్యల పట్ల పోరాటం చేసే వ్యక్తిని రాబోవు ఎన్నికలలో ఓటు గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




బద్వేల్, ప్రజాపాలన ప్రతినిది: ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆఫీస్ లో సావిత్రిబాయి పూలే 193.వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి జేజేలు పలికిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం. భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం,వితంతు పునర్వివాహం కోసం శ్రమించారు.సావిత్రి బాయి పూలే. వారి జయంతి సందర్భంగా ఆ మహనీయురాలును స్మరించుకుంటూ ఆల్ తెలుగు ప్రజా పార్టీ స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ రాజ్యాధికారమే మా అంతిమ లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో చింతల కృష్ణ రేమల్లె రమేష్ మోహన్ రావు నమ్మి కిరణ్ కుమార్ యాదవ్ బాలకోటి తదితరులు పాల్గోన్నారు

# వదిలిన బాణమా... వదిలేసిన బాణమా...?



విజయవాడ, జనవరి 4, : సంక్షేమమే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్లిన వైఎస్ జగన్ తను ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతీ వాగ్దానాన్ని నెరవేర్చానని పదే పదే చెబుతూనే వస్తున్నారు. ఆ కాన్ఫిడెన్స్‌తోనే వైనాట్ 175 అంటూ ఎలక్షన్‌కి వెళ్లటమే కాదు సిట్టింగ్‌లను మార్చేయటం, వారసులకు టికెట్లు ఇవ్వటం ఇలా చాలా అగ్రెసివ్ మోడ్‌లో ఉన్నారు. ఇలాంటి టైమ్‌లో షర్మిల తీసుకుంటున్న స్టెప్ తెలుగు రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారనుంది. ఇది రెండోసారి అధికారంలోకి రావాలనుకుంటున్న జగన్ ఆశయానికి హర్డిల్ కానుందా. జగనన్న వదిలిన బాణంగా ఆ పార్టీ అధికారంలోకి రావటానికి సాయపడిన సొంత రక్తమే ఇప్పుడు బాకులా మారి విజయానికి అడ్డుపడనుందా.. ఇదే ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్.మొన్నటి దాకా తెలంగాణ మాత్రమే తన పోరుగడ్డ అని బలంగా అరిచి చెప్పిన వైఎస్ షర్మిల ఇప్పుడు శరవేగంగా ఏపీ పాలిటిక్స్ వైపు కదులుతున్నారు. అది కూడా అధికారంలో ఉన్న తన అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా వేరే పార్టీలోకి. ఏ పార్టీతో అవమానాల పాలు పడ్డానని.. తమపై కక్షసాధించారని వైఎస్సార్ సెంటిమెంట్‌తో కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చారో ఇప్పుడు అదే పార్టీలోకి షర్మిల వెళు_న్నారు. ఢిల్లీ వెళ్లి రాహుల్, సోనియా గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతుండటం కచ్చితంగా జగన్‌కు మింగుడుపడని వ్యవహారమే. జగన్ జైలులో ఉన్నప్పుడు 2014కి ముందు వైసీపీ బాధ్యతలను భుజాన మోస్తూ సుదీర్ఘ పాదయాత్ర చేశారు షర్మిల. 2014 ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని విస్తృతంగా ప్రజల్లో తిరుగుతూ పోరాడారు. కానీ టీడీపీ అధికారం కైవసం చేసుకోవటం, ఈలోగా జగన్‌కు బెయిల్ రావటంతో షర్మిల మెల్లగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరమయ్యారు. తిరిగి 2019 ఎన్నికల టైమ్‌లో యాక్టివేట్ అయ్యారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా బైబై బాబు అనే నినాదంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లారు. వైసీపీ 151సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించింది.తన కష్టాన్ని అన్నగుర్తించి పార్టీలో కీలకపదవి అప్పగిస్తారని షర్మిల.. భావించగా అది జరగలేదు. ఈ లోగా జరిగిన వేర్వేరు పరిణామాలతో షర్మిల ఏపీ నుంచి బయటకు వచ్చి తెలంగాణలో వైఎస్సార్ పేరు మీద వైఎస్సార్ తెలంగాణపార్టీని స్థాపించారు. తెలంగాణలో కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజావ్యతిరేకతను ఏకం చేస్తూ అనేక ఆందోళనలు, దీక్షలు చేశారు. తీరా ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయలేక అలా అని పొత్తూ పొట్టుకోలేక బయట నుంచి సపోర్ట్ చేశారు. ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని సంచలన నిర్ణయం తీసుకున్నారు. అప్పుడే షర్మిల కాంగ్రెస్ చేరతారనే ప్రచారం జరిగినా అది కాస్త ఆలస్యమై ఆఖరకు ఏపీ వైపు తిరిగింది.ఇప్పుడు షర్మిల కాంగ్రెస్‌లో తన అనుచరులతో కలిసి చేరుతున్నారు. షర్మిలకు ఏపీసీసీ చీఫ్ పదవి ఇస్తారని..ఎన్నికలకు వైఎస్సార్ సెంటిమెంట్ తో షర్మిల కాంగ్రెస్ ను ఏపీలో లీడ్ చేస్తారని ఊహాగానాలు నడుస్తున్నాయి. వైఎస్ సెంటిమెంట్, క్రిస్టియన్ ఓట్ బ్యాంకు షర్మిల ప్రభావితం చేస్తారని అది ఆ వైసీపీకి డిస్ అడ్వాంటేజ్ అని అందరూ అనుకుంటున్నదే. మరికొంత మంది మాత్రం సెంట్రల్ లెవల్లో షర్మిల సేవలను వినియోగించుకోవాలని భావిస్తోందని అంటున్నారు. అందుకోసమే ఆమెకు పార్టీలో కీలకపదవితో పాటు రాజ్యసభ ఆఫర్ చేస్తారని మరో ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో చేరతాననే తన మాటకు కట్టుబడి తన అన్నకే వ్యతిరేకంగా వచ్చే ఎన్నికలకు వెళ్తారా అనేది ఇప్పుడు వైఎస్సార్ సీపీ ని అంతర్మథనంలో పడేస్తున్న మిలియన్ డాలర్స్ క్వశ్చన్. ఒకవేళ వ్యతిరేకమైతే మాత్రం ఒకప్పుడు జగనన్న వదిలిన బాణమే ఇప్పుడు బాకులా మారి అన్న రాజకీయానికి అడ్డుపడుతుందా అనే అంశంపై అందరి ఆసక్తి నెలకొనింది.

## పాపం...గుడివాడ అమర్నాథ్...!



విశాఖపట్టణం, జనవరి 4, :ఏపీ పొలిటికల్ సర్కిల్లో మంత్రి గుడివాడ అమర్నాథ్ ట్రోల్ అయినట్టు.. మరే నాయకుడు కాలేదు. కోడి ముందా? గుడ్డు ముందా? అన్న కామెంట్ తో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ అయ్యారు. అది మొదలు ఆయన ఏం మాట్లాడినా క్షణాల్లో వైరల్ అవుతుంది. నేటిజెన్లకు ఆకట్టుకుంటుంది. ప్రతి అంశాన్ని విశ్లేషించి మాట్లాడినట్టే కనిపిస్తారు కానీ.. ఎందుకు అమర్నాథ్ అంటే ఒక రకమైన భావన ఏర్పడింది. చివరకు ఇంటర్వ్యూలు చేసేవారు సైతం ఆయన ఫీలింగ్స్ ను చూసి నవ్వుకోక తప్పడం లేదు. అయితే నిన్నటి వరకు వైసిపి లో అభ్యర్థుల మార్పు విషయంలో చాలా రకాలుగా మాట్లాడారు. మార్పు జాబితాలో తన పేరు ఉండేసరికి ఆయనకు నోట మాట రావడం లేదు. కక్కలేక .. మింగలేని పరిస్థితి ఆయనది.అనకాపల్లి కి కొత్తగా భరత్ కుమార్ అనే నేతను ఇన్చార్జిగా నియమించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ కన్ఫర్మ్ అయినట్టే. అయితే అమర్నాథ్ ను గాలిలో పెట్టారు. కనీసం ఎంపీగానో, పక్క నియోజకవర్గం ఇన్చార్జిగానో నియమించలేదు. అనకాపల్లిలో తన పరిస్థితి బాగాలేదని అమర్నాథ్ కు సైతం తెలుసు. ప్రభుత్వంతో పాటు తనపై వ్యతిరేకత పెరిగిందని.. వచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమని కూడా తెలుసు.అయినా సరే అతడు సినిమాలో బ్రహ్మానందం చేసే అతి మాదిరిగా చాలా విన్యాసాలు చేశారు. తనకు తాను బలవంతుడునని చెప్పే ప్రయత్నం చేశారు. నిన్నటికి నిన్న దాడి వీరభద్రరావు పార్టీకి రాజీనామా చేస్తే ఎగతాళి చేసి మాట్లాడారు. ఇప్పుడు ఏకంగా తనకు ఒక నియోజకవర్గం లేకుండా పోవడంతో ఏం మాట్లాడాలో తెలియక సైలెంట్ అయ్యారు.అమర్నాథ్ చోడవరం, ఎలమంచిలి వంటి నియోజకవర్గాల పై ఆశలు పెట్టుకున్నారు. కానీ అక్కడ సీనియర్లు కరణం ధర్మశ్రీ, కన్నబాబు రాజులు ఉన్నారు. వారిని తప్పించి అమర్నాథ్ కు ఇవ్వడం వృధా ప్రయాస అన్నది జగన్ కు తెలిసినట్లు ఉంది. అందుకే హోల్డ్ లో పెట్టారు. కనీసం ఎక్కడ ఛాన్స్ ఇస్తారో కూడా హింట్ ఇవ్వలేదు. ఇప్పుడు అనకాపల్లి కి దూరం కావాల్సి వచ్చింది. సొంత నియోజకవర్గానికి కానివాడిగా మారిపోయారు. పోనీ చోడవరంలో వేలు పెడితే ధర్మశ్రీ ఊరుకోరు.. ఎలమంచిలి లో పెడితే కన్నబాబు రాజు కస్సుబుస్సు లాడుతారు. దీంతో కుడితి లో పడ్డ ఎలక మాదిరిగా అమర్నాథ్ పరిస్థితి అయిపోయింది.అమర్నాథ్ కు అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేయిస్తారని ప్రచారం జరిగింది. అది కూడా ప్రకటన లేదు. అటు చోడవరం, ఇటు ఎలమంచిలి సీట్లు మారుస్తారని ప్రచారం జరిగినా.. అందులో కూడా స్పష్టత లేదు. అసలు మార్చే ఉద్దేశం ఉందా లేదా అన్న దానిపై క్లారిటీ లేదు. దీంతో అమర్నాథ్ పరిస్థితి ఏమిటన్నది ఆయనకే తెలియడం లేదు. ఈ పరిస్థితి వస్తుందని తెలియక మార్పుల విషయంలో లేనిపోని మాటలు అనేశారు. గొప్పలకు పోయారు. పైగా దాడి వీరభద్ర రావు లాంటి సీనియర్లకే సలహా ఇచ్చారు.. టికెట్లు రాని వాళ్ళు వెళ్లిపోవాలనుకుంటే వెళ్లిపోవాలని ఉచిత సలహా ఇచ్చారు. తనకు టిక్కెట్ రాకపోయినా పర్వాలేదు.. ఊరు రా వైసిపి జెండా పట్టుకుని తిరుగుతానని పెద్ద పెద్ద మాటలు అనేశారు. ఇప్పుడు మార్పు జాబితాలో తన పేరు ఉండడంతో కుక్కటి పేనుల అమర్నాథ్ మౌనాన్ని ఆశ్రయించారు.

## గోరంట్ల...గుమ్మనూరులో చెక్ పడినట్టేనా..?



కర్నూలు, జనవరి 4, :ఆరోపణలు వచ్చిన వారిని నిర్దాక్షిణ్యంగా జగన్ పక్కన పెట్టేశారు. వారు మంత్రులయినా.. ఏ సామాజికవర్గమయినా సరే. ఎవరినీ జగన్ ఉపేక్షించలేదు. ప్రజల్లో నెగిటివ్ గా నానిన నేతలను మాత్రం ఆయన పూర్తిగా పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. ఇందుకు హిందూపురం పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ ఉదాహరణ అని చెప్పుకోవాలి. గోరంట్ల మాధవ్ పోలీసు అధికారిగా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చారు. రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆయన తంతే గారెల బుట్టలో పడినట్లు ఏకంగా పార్లమెంటు టిక్కెట్ పట్టేశారు. ఆయన హిందూపురం పార్లమెంటు సభ్యుడిగా గెలిచి రాజకీయ నాయకుడిగా మారతారని భావించారు. కానీ ఆయన పూర్వం ధరించిన డ్రెస్ ను వదిలేసినా.. ఆ క్రౌర్యాన్ని మాత్రం వదిలి పెట్టలేకపోయారు. హిందూపురం ఓటర్ల జాబితా అంత ఉంటుంది. గోరంట్ల మాధవ్ మాట్లాడితే ఏదో ఒక వివాదం చెలరేగినట్లే అవుతుంది. ఆయన వీడియో ఒకటి పార్టీని తలదించుకునేలా చేసింది. పైగా మాధవ్ ఈసారి అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేస్తానని చెప్పడం కూడా అంతే వివాదంగా పార్టీలో మారింది. తరచూ పత్తికొండ నియోజకవర్గంలో పర్యటిస్తూ అక్కడ తన సామాజికవర్గం నేతలతో సమావేశాలు నిర్వహించి పార్టీకి కూడా తలనొప్పిగా మారారు. అయితే అన్నీ చూస్తూ మౌనంగా ఉన్న జగన్ మాత్రం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. సమయం వచ్చినప్పుడు చూసి మరీ నొక్కేశారు. హిందూపురం పార్లమెంటు నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిగా శాంతమ్మను నియమించారు.ఇక మరో కాంట్రవర్సీ నేత, మంత్రి గుమ్మనూరి జయరాం. ఈయన ఆలూరు నియోజకవర్గం నుంచి రెండుసార్లు విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి విజయం సాధించి మంత్రిగా జగన్ కేబినెట్‌లో స్థానం సంపాదించారు. అయితే ఆయన కూడా అంతా వివాదాల మయమే. భూముల ఆక్రమణ దగ్గర నుంచి పేకాట శిబిరాల నిర్వహణ వరకూ నిత్యం ప్రతిపక్షాల నోటిలో నానారు.

ఎంతగా అంటే గుమ్మనూరి జయరాం కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారని చెబుతున్న పేకాట శిబిరాలపై పోలీసులు దాడి చేసి మరీ పట్టుకోవడం వివాదంగా మారింది. దీంతో పాటు కార్మికశాఖ మంత్రిగా ఉన్న ఆయన ఒక మల్టీ నేషనల్ కంపెనీ నుంచి ఖరీదైన కారును గిఫ్ట్‌గా పొందినట్లు కూడా అప్పట్లో ఆరోపణలు బలంగా వినిపించాయి. జగన్ ను కలిసి తన మీద వచ్చిన ఆరోపణలకు వివరణలు ఇచ్చుకున్నారు గుమ్మనూరి జయరాం. కర్నూలు పార్లమెంటుకు... అయితే ఆయనను మంత్రి వర్గం నుంచి తప్పించలేదు. తన కేబినెట్ లోనే కొనసాగించారు. చివరకు టిక్కెట్ విషయం వచ్చే సరికి బటన్ నొక్కేశారు. అంతే గుమ్మనూరి జయరాంను కర్నూలు పార్లమెంటు స్థానానికి పంపించేశారు. ఒకరకంగా ఇది గుమ్మనూరి జయరాం డిమోషన్ అని చెప్పాలి. కాంట్రవర్సీలకు పాల్పడకుండా ఉండి ఉంటే మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంత్రి పదవిని దక్కించుకుని ఉండేవారు. సొంత నియోజకవర్గంలో వ్యతిరేకతతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీకి చెడ్డపేరు తెచ్చిన ఈ ఇద్దరు నేతలను జగన్ నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టేయడం పార్టీకి మంచిదే. వ్యక్తిగతంగా వారిద్దరికీ రాజకీయంగా నష్టం జరిగినా.. పార్టీ క్యాడర్ కు మాత్రం ప్రయోజనమేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. మొత్తం మీద వివాదాలు ఎక్కువగా ఈ ఐదేళ్లలో మూటగట్టుకున్న ఈ ఇద్దరు నేతలకు జగన్ ఝలక్ ఇచ్చారనే చెప్పాలి.

## చంద్రబాబు మహాసభను జయప్రదం చేయండి: సీతారామలక్ష్మి



భీమవరం, జనవరి 4 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన అచంటలో నిర్వహించనున్న రా కదలిరా పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావ మహాసభను తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు విజయవంతం చేయాలని జిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి పిలుపు నిచ్చారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో నిర్వ హించిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ రానున్న ఎన్నికలలో ఓడిపోతామని తెలిసి వైసిపి ఎమ్మెల్యేలకు ప్రజలలో అసమ్మతి వ్యతిరేకత ఉందనే వంకతో అభ్యర్థులను, ఇన్చార్జిలను మారుస్తున్నారని ఎంతమంది అభ్యర్థులను మార్చినా ప్రజలు జగన్ ను మార్చడం ఖాయమని అన్నారు. మహాసభ పరిశీలకుడు, అనపర్తి మాజీ శాసన సభ్యులు నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 7 వ తేదీన చంద్రబాబు అచంట బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా రావడానికి సుముఖం గా ఉన్నారని టిడిపి శ్రేణులు మహాసభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు మొద లైందని అంగన్వాడి ఉద్యోగులు, ఆశా వర్కర్లు, మున్సిపల్ వర్కర్ల్సు, న్యాయవాదులు, వాలంటీర్లు, ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగులు పోరాట ఉద్యమాలు నిర్వహించడంతో జగన్ ప్రభుత్వం తల పట్టుకుందని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ తో ప్రజలలో విశ్వాసం కోల్పోయిన జగన్ పై త్వరలోనే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు తిరుగుబాటుచేసి పార్టీని వీడవనున్నారని తెలిపారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ భీమవరం నియోజక వర్గంలోని వీరవాసరం, భీమవరం మండలాలు, పట్టణము నుండి చంద్రబాబు మహాసభకు అత్యధిక సంఖ్యలో ప్రజలు, టిడిపి నాయకులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, వీరవాసరం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాన్, వీరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల అధ్యక్ష, కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు వృథ్వీశంకర్, పార్టీ నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, బర్రె నెహ్రూ, మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా సయ్యద్ నసీమా బేగం, గంధం రాధ, మెంటే గోపి, ఎండి నౌషాద్, యరకరాజు గోపాలకృష్ణంరాజు, రాయపల్లి వెంకట్ పాల శ్రీరామదాసు, పామర్తి వెంకటరామయ్య, భూపతి రాజు బుజ్జిరాజు, కటికల పల్లారావు, గంట త్రిమూర్తులు, చల్లబోయిన సుబ్బారావు, చెల్లబోయిన గోవింద్, మాంతి గణపతి, వంతం వెంకటసతీష్, కొండ్రు శ్రీనివాస్, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అండగా ఉంటాం: కొవ్వలి



నరసాపురం, డిసెంబర్ 4 (ప్రజాపాలన ప్రతినిధి) : అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో తెలుగు దేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో సిఐటీయు అనుబంధ సంస్థ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 వ రోజు నిరసన సమ్మె కార్యక్రమంలో కొవ్వలి రామ్మోహన్ నాయుడు పాల్గొని అంగన్వాడీ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. గత ఎన్నికల ముందు అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, నాలుగున్నరేళ్లు గడచినా కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 5 లక్షలు ఇచ్చి వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తించేలా చేయాలని, మెడికల్ లీవ్ సౌకర్యం, బీమా అమలు చేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరసనకు అవసరమైన సహాయ, సహకారాలను తాను వ్యక్తిగతంగా అందిస్తానని రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాము, అంగన్వాడి ఉద్యోగులు ఏ. నీలిమ, జి రాజేశ్వరి, జి శ్రీలక్ష్మి, ఎస్ ఉమా కృష్ణకుమారి, రజిని, వెంకటలక్ష్మి, తెదేపా నాయకులు భూపతి నరేష్, కొల్లు పెద్దిరాజు, మల్లాడి మూర్తి, రేవు పద్మారావు, నందా రామకృష్ణ, గుడాల సునీత, కొలచన పద్మ, గునిశెట్టి రామకృష్ణ, పెమ్మాడి శశి, ఆకుల భుజంగరావు, భూపతి బాబ్జి, ఆరేటి వేణు, గోపాలకృష్ణ, బస్వాని నాగమణి, కోటిపల్లి కన్నబాబు, నంద్యాల బాబు, బర్రి మురళి, అన్నంనేడి గోపి, సంకు భాస్కర నాయుడు, బోగిరెడ్డి ముత్యం, మిరియాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

